https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 37 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,నవంబర్,6, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్..

- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68%

పోలింగ్ నమోదు- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు-నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



అమరావతి,నవంబర్,05 :ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి.

కొడంగల్ నియోజకవర్గంలో సీఎం మూడు రోజుల పర్యటన..

- 7,8న మెగా రైతు మేళా అభివృద్ధి కార్యక్రమాలు

-నవంబర్ 9న భారీ రైతు బహిరంగ సభ

హైదరాబాద్,నవంబర్,05 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించనున్నారు. నవంబర్ 7, 8, 9 తేదీల్లో వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే, పూర్తయిన పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు.నవంబర్ 7వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు దుద్యాల మండలం హకీంపేటకు సీఎం చేరుకోనున్నారు. అక్కడ నిర్వహించనున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. ఆ తర్వాత కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు. 8వ తేదీన హకీంపేటలో మహిళా సంఘాలతో సమావేశం కానున్న సీఎం రేవంత్ రెడ్డి, లగచర్లలో రూ.81 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీకి, నాచారంలో రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన చేస్తారు. మొత్తం రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనుండగా.. ఇందులో రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ, రూ.1,410 కోట్లతో బీటీ రోడ్లు, కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల, 10 పబ్లిక్ స్కూళ్లు ఉన్నాయి.



అలాగే హకీంపేట, కోస్గి, బొంరాస్‌పేట తదితర ప్రాంతాల్లో రూ.46 కోట్లతో పూర్తయిన పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పోలీస్ స్టేషన్లు, పీహెచ్‌సీలను ఆయన ప్రారంభించనున్నారు.నవంబర్ 9వ తేదీ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు చేరుకుని అక్కడ నిర్వహించే రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

నిర్బంధించిన క్షణం నుంచే 24 గంటల డెడ్‌లైన్: సుప్రీం



న్యూఢిల్లీ: నిర్బంధం, అరెస్టు మధ్య తేడాను సుప్రీంకోర్టు వెల్లడించింది. అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టాల్సిన అంశంపై అత్యున్నత న్యాయస్థానం క్లారిటీ ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం నిందితులను 24 గంటల్లోగా మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టాలని, ఆర్టికల్ 22(2) ప్రకారం ఆ నిబంధన వర్తిస్తుందని, కానీ ఆ వ్యక్తిని అరెస్టు చేసిన క్షణం నుంచి కాకుండా, ఆ వ్యక్తిని నిర్బంధించిన క్షణం నుంచే 24 గంటల డెడ్‌లైన్ మొదలవుతుందని సుప్రీంకోర్టు వెల్లడించింది. 2025లో ఓ డ్రగ్ స్మగ్లర్‌ను అరెస్టు చేసిన కేసులో దాఖలైన పిటీషన్ అంశంలో సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ ఉజ్వల్ భూయాన్, అతుల్ ఎస్ చందూర్కర్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో తీర్పు ఇచ్చింది. ఒకవేళ ఆ వ్యక్తిని నిర్బంధించిన 24 గంటల్లోగా మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టకపోతే, అప్పుడు ఆ వ్యక్తిని తక్షణమే రిలీజ్ చేయాల్సి ఉంటుందని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. అరెస్ట్, డిటెన్షన్ మధ్య తేడా చూపిస్తూ రాజ్యాంగ హక్కుల్ని కాలరాయలేరని కోర్టు తెలిపింది. నిర్బంధంలోకి తీసుకున్న క్షణం నుంచి 24 గంటల డెడ్‌లైన్ ప్రారంభం అవుతుంది. అరెస్టు చేసిన క్షణం నుంచి కాదు. 24 గంటల్లోగా మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టకపోతే ఆ వ్యక్తిని రిలీజ్ చేయాలి. అయితే మెజిస్ట్రేట్‌కు చేరుకునే ప్రయాణ సమయాన్ని మాత్రం మినహాయించాలి. ఆర్టికల్ 22(2) కింద బఫర్ పీరియడ్‌ను క్రియేట్ చేయరాదు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 58 కింద డిటెన్షన్ జరగాలి. డిటెన్షన్ జరిగిన తేదీ, సమయాన్ని మెజిస్ట్రేట్ నమోదు చేయాలి. ఒకవేళ నిర్బంధ సమయం దాటితే, అప్పుడు రిమాండ్‌కు మెజిస్ట్రేట్ నిరాకరించవచ్చు.

హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..

అసోం గ్యాంగ్ కింగ్‌పిన్ అరెస్ట్



హైదరాబాద్,నవంబర్,05 :హైదరాబాద్ కేంద్రంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ అంతర్రాష్ట్ర గంజాయి రాకెట్ గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈగల్ ఫోర్స్ ఎస్‌టీఎఫ్ , చౌటుప్పల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో సుమారు 60 రోజుల నిరంతర వేట తర్వాత అంతర్రాష్ట్ర గంజాయి నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో కింగ్‌పిన్?తో పాటు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 24.7 కిలోల గంజాయిని, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అసోంకు చెందిన భాస్కర్ హజారికా అనే నిందితుడు 2020 నుంచి ఒడిశా సరఫరాదారుల ద్వారా గంజాయిని తెప్పిస్తూ హైదరాబాద్‌లో విక్రయిస్తున్నాడు. గచ్చిబౌలిలోని ఐకియా సమీపంలో ఫుట్‌పాత్ హోటల్ నిర్వహిస్తూ, ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా గుట్టుచప్పుడు కాకుండా ఈ నెట్‌వర్క్‌ను నడిపాడు. గతంలోనూ మూడు కేసుల్లో పోలీసులకు చిక్కి బెయిల్‌పై బయటకు వచ్చినప్పటికీ తన అక్రమ దందాను మాత్రం ఆపలేదు. నిందితులు ఒడిశా నుంచి కిలో గంజాయిని రూ.12 వేల నుంచి రూ.15 వేల ధరలికి కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత దానిని 150 చిన్న ప్యాకెట్లుగా విభజించి, ఒక్కో ప్యాకెట్‌ను రూ.300 చొప్పున విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారు. గడచిన 10 నెలల్లో సుమారు 400 కిలోల గంజాయిని విక్రయించి రూ.1.8 కోట్లకు పైగా వ్యాపారం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కేవలం ఒక్క సరఫరాదారుడికే వివిధ విడతలుగా ఏకంగా రూ.48 లక్షలు బదిలీ చేసినట్లు నిందితుల బ్యాంకు లావాదేవీల ద్వారా అధికారులు గుర్తించారు.

ఢిల్లీలో కూలిన మూడు అంతస్తుల భవనం.. ఇద్దరు మృతి



న్యూఢిల్లీ: ఓల్డ్ ఢిల్లీలోని చావ్రి బజార్‌లో ఉన్న మూడు అంతస్తుల భవనం కూలింది. ఆ బిల్డింగ్ శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, కొందరు గాయపడ్డారు. చావ్రి బజార్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆ బిల్డింగ్ ఉన్నది. సంఘటన జరిగిన ప్రాంతానికి ఆరు అగ్నిమాపక దళాలు వెళ్లాయి. వాటర్ టెండర్స్ , రెస్క్యూ వాహనాలు రంగంలోకి దిగాయి. సీనియర్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. సెప్టెంబర్ 6వ తేదీన ఢిల్లీలోని సత్యా నికేతన్‌లో అయిదు అంతస్తుల పీజీ హాస్టల్ భవనం కూలిన ఘటనలో ఏడు మంది మృతిచెందిన విషయం తెలిసిందే.

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఉపఎన్నిక:

బీజేపీ అభ్యర్థి హర్‌దీప్ సింగ్ పురీ ఘన విజయం



తన ఎన్నికపై స్పందించిన హర్‌దీప్ సింగ్ పురీ.. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధిష్ఠానానికి, మధ్యప్రదేశ్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

: కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు హర్‌దీప్ సింగ్ పురీ మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవలే ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి నిర్వహించిన ఉపఎన్నికలో ఆయన విజయం సాధించినట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి కాసేపటి క్రితం అధికారిక ప్రకటన వెలువడింది.కాగా, మధ్యప్రదేశ్ రాజ్యసభ ఉపఎన్నిక బరిలో బీజేపీ తరఫున హర్‌దీప్ సింగ్ పురీ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి మరే ఇతర పార్టీల నుంచి అభ్యర్థులెవరూ పోటీలో లేకపోవడం, సేకరించిన నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉండటంతో ఆయన ఏకగ్రీవ ఎన్నిక ఖాయమైంది. రిటర్నింగ్ అధికారి అసెంబ్లీ ప్రాంగణంలో హర్‌దీప్ సింగ్ పురీకి ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ కుమార్ ఖండేల్వాల్, పార్టీ శ్రేణులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అయితే,

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన

- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ

- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ

- రాహుల్ విదేశీ పర్యటనల వివరాలు వెల్లడించాలని డిమాండ్

హైదరాబాద్,నవంబర్,05 :ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు. దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగా లని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిం చడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్



ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు.

గాంధీభవన్‌లో సమావేశానికి దామోదర డుమ్మా.. వెనుదిరిగిన మహేశ్ గౌడ్



హైదరాబాబాద్, నవంబర్ 5: మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. వీరిరువురినీ ఈరోజు గాంధీభవన్‌కు రావాల్సిందిగా పిలిచారు. అయితే తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీ పంచాయితీపై చర్చించేందుకు గాంధీ భవన్‌కు రావాల్సిందిగా మంత్రి, ఎమ్మెల్యేను పీసీసీ చీఫ్ ఆదేశించారు. ఉదయం మంత్రితో, మధ్యాహ్నం ఎమ్మెల్యేతో మాట్లాడాలని నిర్ణయించారు. అసలు ఏం జరిగింది.. పరిష్కార మార్గం ఏంటి అనే దానిపై ఇద్దరితో విడివిడిగా మాట్లాడాలని భావించారు దీంతో మంత్రితో సమావేశమయ్యేందుకు మహేశ్‌కుమార్ గాంధీభవన్‌కు వచ్చారు. పీసీసీ చీఫ్ వచ్చిన తర్వాత తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చారు. దీంతో దామోదర్ రాజనరసింహ రాకపోవటంతో గాంధీభవన్ నుంచి మహేశ్ కుమార్ గౌడ్ వెళ్లిపోయారు.

కలెక్టరేట్ భవన నిర్మాణ
పనులను త్వరగా పూర్తి చేయాలి

-క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్... -చివరి దశ పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి... -పెండింగ్ పనుల్లో వేగం పెంచాలి... -నాణ్యతలో రాజీ పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి... -నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం సింగారం గ్రామ స్టేజి దగ్గర నిర్మిస్తున్న నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ భవన సముదాయంలోని వివిధ విభాగాలు, ఛాంబర్లు,సమావేశ మందిరాలు,ఇతర మౌలిక సదుపాయాల పనులను నిశితంగా తనిఖీ చేసి,నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్, వీడియో కాన్ఫరెన్స్ హాల్,సమావేశ మందిరం తదితర విభాగాల్లో కొనసాగుతున్న ఫర్నిచర్ ఏర్పాటు పనులను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు.ఆయా గదుల్లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ నాణ్యత,అమరిక, ఇంటీరియర్ డిజైన్ పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఛాంబర్లు ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా ఉండేలా అవసరమైన మార్పులు,చేర్పులు చేపట్టాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ఫర్నిచర్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న సౌండ్ సిస్టమ్,ఫర్నిచర్ పనులను పరిశీలిస్తూ, సమావేశాలు,ఉన్నతాధికారులతో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లకు ఎలాంటి అంతరాయం కలగకుండా సౌండ్ సిస్టమ్ స్పష్టమైన శబ్ద నాణ్యతతో పనిచేసేలా చూడాలని సూచించారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలు సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు,వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు.పార్కింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ ఎస్.ఈ.వెంకట రమణయ్యను ఆదేశించారు. కలెక్టరేట్ భవన సముదాయంలో మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను సైతం నిర్లక్ష్యం చేయకుండా గుర్తించి పూర్తి చేయాలని,అన్ని విభాగాల్లో విద్యుత్, ఫర్నిచర్,ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

పది రోజుల్లోగా పూర్తి చేయాలి...

పది రోజుల్లోగా చివరి దశ పనులన్నింటినీ పూర్తి చేసి నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.ఈ పరిశీలనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్డీఓ వెంకట్ రాములు,కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్, సీపీఓ ఖాఘు వాహన్, ఆర్‌అండ్‌బీ డీఈఈ రాములు, నారాయణపేట తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ,ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరిశుభ్ర వాతావర ణంలో
తినుబండారాల అమ్మకాలు





నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 5 (డీకే చాటింపు):దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేకంగా పేనీలు, సేమియా పాలు, పంచదారలో వేసుకొని స్వీట్ చేసుకోవడం ద్వారా తినడం జరుగు తుంది.స్థానిక ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే ఈ పేనీలు మార్కెట్లో ఎలాంటి ప్రమాణాలు పాటించ కుండా విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రధానంగా అహ్మది బజార్ ,కుమార్ గల్లి, ఆటోనగర్, దేవి రోడ్ లో ఒక ఫ్యాక్టరీ లో కనీస ప్రమాణాలు పాటించకపోవడం దుమ్ము ధూళితో ఉన్న పేనీలు అమ్ముతు న్నారు. అంతేకాకుండా జిలేబి , బజ్జీలు బహిరంగంగా పెట్టి అమ్ముతున్నారు. అలాగే కొన్ని ప్రాంతాలలో పిండి వంటలు కూడా రోడ్డు పక్కనే ఎలాంటి సేఫ్టీ మేజర్స్ తీసుకో కుండానే విచ్చలవిడిగా అమ్ముతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు టీజీ సేఫ్ తీసుకువచ్చిన కేవలం పెద్ద పెద్ద హోటల్లు తనిఖీలతో సరిపెడు తూ ఉన్నారని, సామాన్యులు తినే తినుబండారాల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తినుబండారాల పట్లజాగ్రత్త అవసరం

బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన తిను బండారాలు దుమ్ము దూలితో అపరిశుభ్రంగా ఉంటాయని రోడ్డు పక్కన ఉండే వాటిని కొనకపోవడం మంచిదని,వీటి ద్వారా ఆరోగ్యానికి చెడు చేకూరుతుంది అని న్యూట్రీషియన్లు చెబుతున్నారు.

ఈగలు దోమలు వాలకొండ , మూతలు పెట్టి ఉన్న వాటిని చూసి కొను గోలు చేయాలని సూచించారు. నూనె వస్తువులు తినే ముందు ఒకటికి రెండుసార్లు పరిశీలించిన పిమ్మట వేడి వస్తువులు కొనుగోలు చేయాలని సూచించారు. రోడ్డు పక్కన కోసిన పండ్లు, నిలువ ఉంచిన పండ్లు తినకూడదని వాటిపై బ్యాక్టీరియా చేరుతుంది అని తెలిపారు. ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని, వడ్డించ వ్యక్తులకు కూడా చేతులకు గ్లౌజులు ఉండాలని సూచించారు. కారంపొడి పసుపు కూడా అస్వత లేనివి అమ్ముతున్నారని తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతు న్నారు . నిజామాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వివరణకు సంప్రదించగా అందుబాటులో లేరు. సామాన్య ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నగరపాలక సంస్థ అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్
మీట్ 2026 ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 5 (డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమా నికి సంబంధించి జరు గుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, క్షేత్రస్థాయిలో పర్యటించి క్షుణ్ణంగా పరిశీలించారు. నిజామాబాద్ జిల్లాలో 25-11-2026 నుండి 28-11-2026 వరకు నిర్వహించే ఐదవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 సంబంధించిన వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్ ,సైక్లింగ్ ,క్రాస్ కంట్రీ స్విమ్మింగ్, ఆర్చరీ మొదలగు విభాగాల నుండి క్రీడాకారులు నిజామాబాద్ కు వస్తున్న నందర్భంగా వారికి అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరుగుతుంది.జానకంపేటలోని పోలీస్ శిక్షణ కేంద్రం (గ్రూజ) , మోపాల్‌లో ఏర్పాటు చేస్తున్న ఆర్చరీ పోటీ స్థలం, అలీ సాగర్ బోటింగ్ , నిజామాబాద్‌లోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్, పాల్దా మరియు జన్నపల్లి ప్రాంతాల్లోని రన్నింగ్ పోటీల నిర్వహణ స్థలాలను సందర్శించి అవసరమైన ఏర్పాట్ల నుపరిశీలించారు.అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరుకానున్న పోలీస్ క్రీడాకారులు, అధికా రులు,అతిథులకు వసతి సౌకర్యాలు , భోజన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వైద్య సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు.క్రీడా పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని, క్రీడాకారులకు నాణ్య మైన సౌకర్యాలు కల్పిం చాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. పోటీల నిర్వహ ణలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ముంద స్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశిశే చారు.రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపడుతు న్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కమిషనర్ తోపాటునిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ ట్రాఫిక్ ఏసీపీలుప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్,శ్రీశైలం, మస్తాన్ అలీ, సిఐలు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు , డి వై ఎస్ ఓ పవన్ కుమార్ , ఆర్చరీ కోచ్ ఎన్. రవీందర్ , అథ్లెటిక్ సెక్రటరీ కోచ్ రాజాగౌడ్, స్విమ్మింగ్ ఇంచార్జి ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ కాశీ హను మాన్ ఆలయం లోని
7 పంతల మున్నూరు కాపు సంఘం సమ్మేళనం

ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ఇంచార్జ్ ప్రొద్దు టూరివినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ విలేకరి నవంబర్ 5 (డీకే చాటింపు): ఆర్మూర్ కాశీ హను మాన్ ఆలయంలోని 7 పంతల మున్నూరు కాపు సంఘం సమ్మేళ నం కాశీ హనుమాన్ దేవాలయం ప్రాంగ ణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొని హనుమాన్ స్వామిని దర్శించుకుని స్వామి ఆశీస్సులు తీసుకున్నరూ. వినయ్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ , ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్లని శాలువాలతో ఘనంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు సత్కరించారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ రఘు, ఆర్మూర్ పట్టణ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ , కౌన్సిలర్లు నవీన్, ప్రసాద్, కుడిదల మల్లయ్య గంగోలి, తాటి హనుమాన్ భూపేంద్ర , డార్లింగ్ రమేష్ , బొగడ మీద సుమన్, సర్పంచులు మహేష్ , సుధాకర్, ఆర్మూర్ పట్టణ నాయకులు దామోదర్ , జిమ్మీ రవి, మురళి, చిట్టి రెడ్డి, మహేందర్, ఏలియా రెడ్డి , శ్రీనివాస్, నందిపేట్ మండలం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంద మహిపాల్ పాల్గొన్నారు.

ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని
డిసెంబర్లోగా పూర్తి చేయాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 05 (డీకే చాటింపు): ధర్పల్లి మండల కేంద్రం లో నూతనంగా నెలకొల్పుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తుది దశ నిర్మాణ పనులను నాణ్యతతో వేగవం తంగా చేపట్టి డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు. ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో రూ. 33.15 కోట్ల నిధులను వెచ్చిస్తూ అధునాతన వసతులతో నూతన భవన నిర్మాణం జరు పుతున్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి గురు వారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఇప్పటికే 90శాతం వరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీ లించి, ఇంకనూ చేపట్టాల్సి ఉన్న తుది దశ పనుల గురించి అడిగి తెలుసు కున్నారు. మిగతా పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశిం చారు. మాతాశిశు, పీడియాట్రిక్ విభాగాలు, క్యాజు వాలిటీ, రేడియాలజీ, ఆపరేషన్ థియేటర్లు, ఆయుష్ బ్లాక్, మేల్, ఫిమేల్ వార్డు, ఆప్తా లమిక్, డెంటల్, ఓ.టీ, డయాగ్నొస్టిక్ తదితర విభాగాలను కలెక్టర్ సందర్శించి పనుల నాణ్యతను నిశితంగా పరిశీలన జరిపారు. నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీ పడవద్దని ఇంజినీరింగ్ అధికారులను ఆదే శించారు. పనులు చేపట్టే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని సూచించారు. తుది దశ పనులను క్రమం తప్పకుండా సందర్శిస్తూ పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని వైద్యారోగ్య శాఖ అధి కారులను ఆదేశిం



చారు. అన్ని విభాగాల నిర్మాణాలు, నిర్దేశించిన విధంగా సదుపాయా లు అందుబాటులోకి వచ్చాయా లేదా అన్నది నిర్ధారణ చేసుకున్న తరువాతే హ్యాండ్ ఓవర్ చేసు కోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇండియ న్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ యకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, స్థానిక తహసి ల్దార్ శాంత, టీజీఎం ఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు ఉన్నారు.

శభాష్.. ఎస్డీఆర్ఎఫ్
సిబ్బందిని అభినందించిన మంత్రి పొంగులేటి

(డీకే చాటింపు,సత్తుపల్లి):భారీ వర్షాలు, వరదలతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) సిబ్బంది సేవలు మరువలేనివని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బేతుపల్లి చెరువు ఉప్పొంగిన ప్రాంతంతో పాటు దమ్మపేట మండలంలోని పలు గ్రామాలకు వరద ముప్పు ఏర్పడిన సమయంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది తక్షణమే స్పందించి చేపట్టిన సహాయక చర్యలను అభినందించారు.గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి పొంగులేటి సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించారు. అనంతరం దమ్మపేట మండలంలో మల్లెపూల వాగు, ముసలిబంధం చెరువుల వద్ద గండ్లు పడిన ప్రాంతాలను సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి



ప్రత్యేకంగా అభినందించారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో చూపిన తెగువకు ప్రభుత్వం తరఫున అభినందనలు తెలిపారు

నిబంధనలు పాటించని
ఆసుపత్రులపై చర్యలు: కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టీకరణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 05 (డీకే చాటింపు): ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే ఆసుప త్రులపై చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సమీ కృత జిల్లా కార్యాల యాల సముదాయం లో గురువారం కలెక్టర్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు అమలుపై సమావేశం జరిగింది. జిల్లాలో ప్రైవేట్ ఆస్ప త్రుల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ఆసుపత్రి తప్పని సరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద రిజిస్ట్రే షన్ కలిగి ఉ ండాల న్నారు. ప్రైవేట్ ఆసుప త్రుల నిర్వహణ తీరు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ జరుపుతూ, నిబంధ నలు పక్కాగా అమల య్యేలా చూడాల న్నారు. అన్ని నిబంధ నలు పాటించే ఆసుప త్రులకే అనుమతులు, రెన్యూవల్స్ చేయాలని సూచించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమ తులు మంజూరు చేయకూడదని, నిబం ధలకు అనుగుణంగా సదుపాయాలు కలిగి ఉన్న వారికి నిర్దేశిత గడువులోపు అను మతులు మంజూరు చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎవరైనా అవకతవకలకు ఆస్కారం కల్పించినట్లు ఫిర్యాదులు వస్తే ఎంత మాత్రం ఉపేక్షించ బోమని, బాధ్యులైన అధికారులు, సిబ్బం దిని ఉద్యోగాల నుండి తొలగించేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా కొనసాగుతున్నట్లు అయితేవెంటనే నిర్వా హకులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా, ప్రభుత్వం రూపొందిం చిన కొత్త నిబంధనలపై ఆసుపత్రుల నిర్వాహ కులు అవగాహన పెంపొందించుకుని, వాటిని తుచ తప్పకుం డా పాటించేలా చూడా లన్నారు. పార్కింగ్ ఏరియా, అగ్ని ప్రమాద నివారణ జాగ్రత్తలు వంటివి విధిగా పాటించాలని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య రుసుముల



వివరాలతో కూడినబోర్డులు ఏర్పా టు చేయాలన్నారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సూచిం చారు. కాగా, రోడ్డు ప్రమాద బాధితులకు పీ.ఎం రాహత్ పథకం కింద తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు చొరవ చూపాలని ఈ సంద ర్భంగా కలెక్టర్ సూచిం చారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ, వైద్య వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ఇన్ స్టిట్యూ ట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, నిజామా బాద్, బోధన్ ఐ.ఎం.ఏ శాఖల అధ్యక్షులు డాక్టర్ విశాల్, డాక్టర్ ముకరంజా,సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,నవంబర్,6, 2026

సినిమా పుస్తకంలో అరుదైన సంతకం ఏడిద..

ఏడిద నాగేశ్వరరావు (ఏప్రిల్ 24, 1934 – అక్టోబరు 4, 2015) ప్రముఖ తెలుగు సినిమా నిర్మాతలలో ఒకరు. సమున్నత ఆశయాలతో అరుదైన చిత్ర నిర్మాణాలను చేసి తెలుగు చిత్ర సీమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించి, ప్రత్యేక గుర్తింపు పొందారు. సినీ పుస్తకంలో ఒక చెరగని సంతకంగా మిగిలి పోయారు.ఆయన నిర్మించిన సినిమాలు తక్కువే... అయితేనేం అన్నీ ఆణి ముత్యాలే. చిరకాలం ప్రజల హృదయాలలో నిలిచి పోయేవే. ఆయన నిర్మించిన చిత్రాలన్నీ జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవడం విశేషం. సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్ చెప్పారు. పాఠశాల జీవితంలో ముఖానికి రంగు పులుముకుని, అమ్మాయి వేషంలో నట జీవితం ప్రారంభించి, తర్వాతి కాలంలో సినీరంగం లోకి అడుగుపెట్టి, నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా, నిర్మాతగా ఎదిగిన క్రమం ఆయన అసమాన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. అయన తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శిగా సేవలందించారు. నంది పురస్కారాల కమిటీ అధ్యక్షుడిగా, జాతీయ పురస్కారాల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అనే సంస్థ ద్వారా కొన్ని గొప్ప ఆశయాలతో, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే తెలుగు సినిమాలను నిర్మించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, భారత ప్రభుత్వాల నుండి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. ఏడిద నాగేశ్వరరావు తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేటలో సత్తిరాజు నాయుడు, పాపలక్ష్మి దంపతులకు 1934, ఏప్రిల్ 24 న జన్మించారు. కాకినాడ మెటలారిన్ హైస్కూల్‌లో ఫిఫ్త్ ఫారమ్ చదువుతుండగా స్కూల్ వార్షికోత్సవంలో లోభి నాటకంలో తొలిసారిగా ఏడిద అమ్మాయి వేషం వేశారు. దానికి సిల్వర్ మెడల్‌ను కూడా అందు కున్నారు. ఆ నటనకు రజత పతకం సాధించిన ఉత్సాహంతో 'విశ్వభారతి, 'పరివర్తన', 'ఓటు నీకే'వంటి నాటకాల్లో నటించి మరిన్ని బహుమతులు పొందారు. ఆ తర్వాత విజయ నగరంలో ఇంటర్‌మీడియట్ చదువుతుండగా 'కవిరాజు మెమోరియల్ క్లబ్'లో కొన్ని నాటకాలు వేశారు. పిఠాపురం రాజాస్ కాలేజీలో బి.ఎ. ఎకనా మిక్స్‌లో చేరిన నాగేశ్వర రావుకు అక్కడే దర్శకనిర్మాత వి.బి.రాజేంద్ర ప్రసాద్ పరిచయ మయ్యారు. వి.బి.రాజేంద్ర ప్రసాద్, నటులు హరనాథ్, మాడా, కె.కె.శర్మ, వడ్డాది సూర్యనారాయణ మూర్తిలతో కలిసి కళాప్రపూర్ణ రాఘవ కళా సమితి నాటక సంస్థను ప్రారంభించి ఇన్‌స్పెక్టర్ జనరల్ వంటి పలు నాటకాలు ప్రదర్శించి నటించారు. 26 ఏళ్ళ వయసులో నాగేశ్వరరావు 'కప్పలు' నాటకంలో వృద్ధ పాత్ర పోషించి మెప్పించి నందుకు గానూ ఆయనకు పరిషత్ పోటీలలో బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. తన స్నేహితుడు, నిర్మాత వి.బి.రాజేందప్రసాద్ నుంచి 'అన్నపూర్ణ'లో నటించాలని పిలుపు రావడంతో మద్రాస్ వెళ్లారు. కాని, ఆ వేషం దక్కలేదు. డబ్బింగ్ కళాకారుడిగా ప్రయత్నాలు ప్రారంభించారు. 'పార్వతీ కళ్యాణం' లోని శివుడి పాత్రకి డబ్బింగ్ చెప్పి తొలి సంపాదనగా రూ.500 పొందారు. ఆ తర్వాత నటుడిగా కూడా అవకాశాలు సొంతం చేసుకొన్నారు. నిర్మాత కాక ముందు ఆయన నటుడిగా సినీ ప్రస్థానాన్ని ఆరంభించారు. రణభేరి, నేరము శిక్ష, బంగారు బాబు, మానవుడు దానవుడు, చిన్ననాటి స్నేహితులు తదితర చిత్రాల్లో నటించారు. 1962 నుంచి 1974 మధ్య కాలంలో సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్ చెప్పారు. ఆ తర్వాత కాకినాడకి చెందిన భాస్కరరెడ్డి, రామకృష్ణారెడ్డి, లచ్చిరెడ్డి, వీర్రాజులతో కలిసి 'వెంకటేశ్వర కల్యాణం'అనే చిత్రాన్ని తెలుగులోకి అనువదించారు. ఆ సినిమాకి లాభాలు రావడంతో ఆ నలుగురూ కలిసి గీతాకృష్ణ కంబైన్స్ అనే సంస్థను ప్రారంభించి నిర్మాణ సారథ్య బాధ్యతలను ఏడిద నాగేశ్వరరావుకే అప్పగించారు. 'నేరము శిక్ష'లో నటించడంతో ఆ చిత్ర దర్శకుడు కె. విశ్వనాథ్ తో పరిచయం ఏర్పడింది. ఆయనతో సిరి సిరి మువ్వ సినిమాను నిర్మించారు. అది విజయం సాధించింది. తర్వాత తన బంధువులతో కలిసి పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ స్థాపించారు. తొలి ప్రయత్నంగా కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో తాయారమ్మ బంగారయ్యను నిర్మించారు. అందులో చిరంజీవి ప్రతినాయక ఛాయలున్న ఓ చిన్న పాత్రని పోషించారు. ఆ సినిమా విజయం సాధించడంతో పాటు తమిళం, హిందీ భాషల్లోనూ రీమేక్ అయ్యింది. నిర్మాణ సారథిగా ఒక విజయాన్ని, నిర్మాతగా మరో విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. మూడో సినిమా కోసం మళ్లీ కె.విశ్వనాథ్‌ని సంప్రదించి శంకరాభరణం నిర్మించారు.


డీకే చాటింపు
తెలుగు దినపత్రిక
సమాచారం.. ప్రజల కోసం.. ప్రజలతో...
విలేఖరులు కావలెను!
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలు మరియు మండలాల వారీగా డీకే చాటింపు తెలుగు దినపత్రికకు విలేఖరులు కావలెను.
అన్ని జిల్లాలు
అన్ని నియోజకవర్గాలు
అన్ని మండలాలు
మా లక్ష్యం... ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు!
అర్హతలు, ప్రాధాన్యతలు
తెలంగాణలోని అన్ని జిల్లాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
అన్ని నియోజకవర్గాలు, మండలాల వారీగా విలేఖరుల నియోమకం.
అనుభవం కలిగిన విలేఖరులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి జిల్లాకు 2 అక్రిడిటేషన్‌లు కలిగిన తెలుగు దినపత్రిక.
సంప్రదించండి:
9603754136
ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంప్రదించగలరు.

కామ్రేడ్ అగ్గుఎర్రన్న గుండెపోటుతో హఠాత్ మరణం

విప్లవ జోహార్లు తెలిపిన కామ్రేడ్లు



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 5 (డీకే చాటింపు): కామ్రేడ్ అగ్గుఎర్రన్న గుండెపోటుతో ఈరోజు తెల్లవారుజామున హఠాత్ మరణం చెందారు. కామ్రేడ్ అగ్గు ఎర్రన్న 1971 సం లో మోపాల గ్రామంలో పేద కుటుంబంలో తల్లి అగ్గు భూదేవి, తండ్రి అగ్గు నడిపి బీరయ్య లకు జన్మించడం జరిగింది. తను మోపాల మండల కేంద్రంల్లోనూ ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి వరకు విద్యను అభ్య సించి మధ్యలో ఆపి వేయడం జరిగింది. తన తండ్రి మేకల కాపరి కావడం వలన తను కూడా చిన్నప్ప టినుండి తండ్రికి చేదోడుగా మేకలు, గొర్రెలు కాయడం జరిగింది అదే సమయంలో తండ్రికి చేదోడుగా ఉంటూ సుమారు 1982 సం లో గొల్ల కురుమలపై చౌకిదారు, చౌరేదారు లు, మేకల కాపరులను పట్టుకొని ఒక్కొక్క మేకకు పుల్లరి పన్ను విధించేవారు ఆనాడు ఉన్నటువంటి ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలి సంఘం, మేక పుల్లరికి వ్యతిరేకంగా పోరాటం చౌకీదారుల చేరే దారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్న క్రమంలో పార్టీకి ఆకర్షితుడై ఉద్యమంలో ముందు భాగాన నిలబడ్డాడు. 1984 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం లో చేరాడు. 1992 లో నిజామాబాద్ మండల కమిటీ నాయ కుడిగా, 1996లో మండల అధ్యక్షుడిగా, 2016 సంవత్సరంలో జిల్లా నాయకుడిగా 2023 లో ూ×ఖమీ డివిజన్ నాయకులు గా, జిల్లా ఉపాధ్యక్షు లుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా, డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికై నారు .రైతాంగ ఉద్య మశీలో సింగూర్, నిజాంసాగర్ రక్షణకై జరిగిన పోరాటంలో పాల్గొన్నారు.ముఖ్యంగా చీజూఖీ సారంగా పూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని, మంచిప్ప 21వ ప్యాకేజీ, పనులను పూర్తిచేయాలని, జరిగిన పోరాటంలో కామ్రేడ్ అగ్గు ఎర్రన్న ముందు వరుసలో ఉన్నారు.అదేవిధంగా తెలంగాణ మలిదశ ఉద్యమంతో పాటు మోపాల మండల ఏర్పాటులో ముందు భాగంలో నిలబడ్డారు, అలాగే అనేక ప్రజా పోరాటాలలో ముందు వరుసలో నిలబడ్డారు. ఆయనకు భార్య అగు లక్ష్మి ఒక కూతురు ప్రశాంతి ఇద్దరు కుమారులు అగ్గు ప్రతాప్, అగ్గు ప్రదీప్ లు ఉన్నారు. వేల్పూర్ భూమయ్య బండి మీద నరసయ్య ఆకుల పాపయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు .కుటుంబానికి అండదండలు అందిస్తామని అన్నారు.

ప్రభాత్ నగర్ పార్కును కాపాడుకుంటాం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, (డీకే చాటింపు) ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 5:30 గంటలకు చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కును ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పార్కులో వాకింగ్ చేస్తున్న వాకర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభాత్ నగర్ పార్కులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తున్నామని,వందలాది మంది స్థానికులు ఈ పార్కుపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు.అయితే పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో ఆందోళన వ్యక్తం చేశారు.గేటు ఏర్పాటు చేస్తే పార్కులో వాకింగ్ చేయడానికి సరిపడా స్థలం లేకుండా పోతుందని,ఇప్పటికే వినియోగంలో ఉన్న పార్కును రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు స్పందిస్తూ గతంలో ఇట్టి టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ అప్పటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్ గారిని కలిసి ఇటు టీమ్స్ హాస్పిటల్ నందు పోలీస్ స్టేషన్,చిల్డ్రన్స్ పార్క్,వాటర్ ట్యాంక్,సబ్ స్టేషన్,తదితర కోసం స్థలం కేటాయించాలని కోరగా వారు వెంటనే స్పందించి దానికి సంబంధించిన జీ.వో.ఇవ్వడం జరిగింది.కానీ ప్రభుత్వం మారిపోయాక అట్టి జీ.ఓ.ను పక్కనపెట్టడం జరిగింది అని అన్నారు.ఏది ఏమైనాఇట్టి పార్కు స్థలాన్ని వాకర్స్‌కు అందుబాటులో ఉంచేలా సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి గేటు ఏర్పాటు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని

ఉప్పల్‌లో ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం







మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): ఉప్పల్‌లోని రాజ్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్‌లో ఉచిత శిక్షణ కేంద్రం గురువారం ప్రారంభమైంది. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో బేసిక్ కంప్యూటర్, మగ్గం వర్క్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో మూడు నెలలు ట్రైనింగ్ ఇస్తారు. అనంతరం.. స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఆర్‌టీఆర్ఐ) ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేస్తారు. క్వాడ్రంట్ ఐటీ సర్వీసెస్ అనే సంస్థ ఆర్థిక సహకారంతో సాయి యాదాద్రి సేవా ఆశ్రమం నేతృత్వంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతులు ఇక్కడ చేరి శిక్షణ తీసుకొని స్వయం ఉపాధిని పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో క్వాడ్రంట్ ఐటీ సర్వీసెస్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఆర్‌టీఆర్ఐ డైరెక్టర్ విహారి కృష్ణ, ఆశ్రమం ప్రెసిడెంట్ అశోక్, కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల భరోసానిస్తుంది

-కృష్ణా మండల విద్యాధికారినిజాముద్దీన్...-కృష్ణా మండలం ముడుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం...







నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా కృష్ణా మండలం ముడుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కృష్ణా మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ముడుమాల పాఠశాల భరోసనిస్తుందన్నారు. కావున తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పట్ల తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థుల చేత వివిధ సబ్జెక్టుల్లో వారి నైపుణ్యాలను ప్రదర్శించారు.క్రమం తప్పకుండా పాఠశాలకు100% హాజరవుతున్న విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేసి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.అలాగే విద్యార్థులకు హోలీస్టిక్ కార్డులను అందజేశారు. పాఠశాలలో ఎల్ ని నో కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మామిడి,కొబ్బరి, గంధం వంటి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్మన్ నింగమ్మ,పాఠశాల ఉపాధ్యాయ బృందం కుర్మయ్య,వై.జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్,రమేష్, తిమ్మప్ప,విద్యార్థుల తల్లిదండ్రులు బంగారు తిమ్మప్ప,రాజు, కృష్ణయ్య,మారెప్ప, లక్ష్మి,శ్రీనివాసులు, శ్రీనివాసులు, వెంకటమ్మ,నరసమ్మ, ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులసమ్మెకు మద్దతుగా సర్వమత ప్రార్థనలు

24వ రోజుకు చేరిన ఎన్హెచ్ ఉద్యోగుల సమ్మె



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్5(డీకే చాటింపు): నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్యశాఖ ఉద్యోగులు సమ్మె 24వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనతో మత పెద్దలు, గురువు లు సంఘీభావం తెలిపారు. మత పెద్దలు చక్రం గుడి పంతులు నాని స్వామి మరియు పాస్టర్ ఎం రాజ్ కుమార్ మరియు మొల్ల ముక్తి ఇబ్రహీం ఖాన్ హాజరై ప్రార్థన చేసి సంఘీభా వాన్ని తెలియ జేశారు.17 వేల మంది ఉద్యో గుల ఆర్త నాదాలు ప్రభుత్వానికి వినబడడం కోసం తమ వంతు దేవుడికి ప్రార్థిస్తున్నామని తెలిపారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ 24 వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె కు మద్దతుగా సర్వ మత గురువులు పాల్గొనడం మాలో మరింత ఆత్మస్థైర్యం పెరిగిందని అన్నారు. ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగలకు స్కేల్ పోస్ట్ ఇవ్వాలని ,కుటుంబ ఆరోగ్య కార్డు అందిం చాలని, మహిళలకు ప్రసుతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

"దాశరథి" కీ టీపీసీసీ చీఫ్ నివాళి

(డీకే చాటింపు,హైదరాబాద్): తెలంగాణ సాహితీ వైభవానికి, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మహాకవి, సంఘ సంస్కర్త దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తన కలంతో ప్రపంచానికి చాటిన దాశరథి చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు.'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అంటూ తెలంగాణ గొప్పతనాన్ని, ప్రజల ఆకాంక్షలను తన కవిత్వంలో ప్రతిబింబించిన దాశరథి, అక్షరాలనే ఆయుధాలుగా మలిచి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపిస్తూ, తెలంగాణ విముక్తి పోరాటంలో సాహిత్యం ద్వారా కీలక పాత్ర పోషించిన ధీశాలి అని స్మరించుకున్నారు.

నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 5 (డీకే చాటింపు): మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో వయోజన విద్యాశాఖ మరియు స్నేహ సొసైటీ సౌజన్యంతో ఖూూూూ -- నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పొందు తున్న అక్షర వాలంటీ ర్లకు అక్షర వికాసం వాచకంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి వయోజన విద్య ఉప సంచాల కులు ఏ. పురుషోత్తం, గోవూర్ సర్పంచ్ రవి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, వీజూ నాగనాథ్, వీూూ, ూూవీ, పంచా యతీ కార్యదర్శి తదిత రులు హాజరయ్యారు. ఖూూూూ రిసోర్స్ పర్సన్ రాములు అక్షర వాలంటీర్లకు అక్షర వికాసం వాచకంలోని పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులు, అభ్యాస కార్యక్రమాలు మరియు నూతన అక్షరాస్యులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు నేర్పించే విధానాలపై ఆచర ణాత్మకశిక్షణ అందించారు.అలాగే ఆర్థిక అక్షరాస్యత (ఖీఅఱుఅఎఱుశ్రీ ూఱ్వఱీఖఎఎ), పొదుపు, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పిం చారు.కుట్టు శిక్షణతో పాటు అక్షరాస్యతను పెంపొందించుకోవడం ద్వారా మహిళలు విద్యాపరంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలనారు.

10న చలో కలెక్టరెట్ కరపత్రాల విడుదల...

బెల్లంపల్లి (డికే చాటింపు)భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం బెల్లంపల్లి లో మంచిర్యాల జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించి నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని నవంబర్ 10న చలో కలెక్టరేట్ కరపత్రాన్ని విడుదల చేస్తూ ఈ సందర్భంగాసిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగశీ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళిఎల్ నినో ప్రభావం వలన తీవ్రశీ గా నీటి ఎద్దడి కారణంగా పంటలు దెబ్బతిని కరువు పరిస్థితులు ఏర్పడినవి.సాగు చేయుచున్న రైతులు, కౌలుదారులు నష్టపోయినారు. ప్రభుత్వం కరువు ప్రభావిత ప్రాంతంగా గుర్తించి మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, అన్నారు, సాగునీరు తాగునీరు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలనీ నవంబర్ 10న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు జరిపే ధర్నాను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బోశీతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం,మేకల రాజేశం,నాయకులు కే తిరుపతి,జి మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఎస్ జి ఎఫ్ అండర్..19 పోటీలకు ఎంపికైన సిఓఈ విద్యార్థులు

బెల్లంపల్లి (డికే చాటింపు)తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఎక్సలెన్స్ బెల్లంపల్లి ఐదుగురు విద్యార్థులు అండర్ 19 సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం పట్లప్రిన్సిపాల్ అఖిల విజయ సాగర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు కళాశాలలో బి. వినయ్ కుమార్ సెకండ్ ఎంపీసీ, ఆర్. ప్రణవ్ సెకండ్ ఎంపీసీ, టి .రాజేష్ ఫస్ట్ బైపిసి, వి.విగ్నేష్ ఫస్ట్ బైపిసి, కే .సిద్ధార్థ ఫస్ట్ ఎంపీసీ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ బెల్లంపల్లిలో చదువుతున్నారు, అక్టోబర్ ఒకటవ తేదీన బెల్లంపల్లి జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, కమలాకర్, మల్లికార్జున్ అఖిల్, జ్యోతి, శివ తేజస్విని, విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల ఆరో తారీకు నుంచి 8 వ తారీకు వరకు భవాని శ్రీ అరబిందో జూనియర్ కాలేజ్ సైనిక్పురి సికింద్రాబాద్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ అండర్ 19 కార్యదర్శి బి బాబు రావు తెలిపారు రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులను అభినందనలు తెలిపారు . మంచిర్యాల జిల్లా డిఐఈఓ



అంజయ్య రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మంచి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్, పాల్గొన్నారు

రోడ్లపై కల్లాలను ఏర్పాటు చేస్తే చర్యలు.. సిఐ

జనగామ/పాలకుర్తి నవంబర్ 5డీకే చాటింపు జిల్లా ప్రతినిధి :రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని జనగామ జిల్లా పాలకుర్తి సిఐ భరత్ సుమన్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నాలుగు రోడ్లకు ఇరువైపులా వరి ధాన్యాన్ని రైతులు ఆరబోయవద్దని సూచించారు. గతంలో మండలంలో పలువురు మోటార్ సైకిల్ పై వెళుతుండగా అదుపుతప్పి ప్రమాదాలు జరిగి మృతిచెందిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు.రైతులు వారి చెలుకల వద్ద కల్లాల ఏర్పాటు చేసుకొని అక్కడే ఆరబోయాలని, రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబోస్తే ఏమైనా ప్రమాదాలు జరిగితే ఆ రైతే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఒకవేళ రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



వ్యూహాలు సరే...ఆచరణ సాధ్యమేనా?



గుంటూరు: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత కలిగిన సవాలుగా మారాయి. 2024 సాధారణ ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ క్యాడర్లో నెలకొన్న నైరాశ్యాన్ని తుడిచిపెట్టేందుకు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చావో రేవో తేల్చుకోవడానికే సిద్ధమయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయలో జిల్లాల వారీగా రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో సుదీర్ఘ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, స్థానిక ఎన్నికలను లైట్ తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అధికార పక్షం నుంచి ఎలాంటి ఎదురుదెబ్బలు తగిలినా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రతీ స్థానంలో అభ్యర్థులను నిలబెట్టి పోటీని రసవత్తరంగా మార్చడమే జగన్ ప్రాథమిక వ్యూహంగా కనిపిస్తోంది.ఈసారి స్థానిక సమరంలో వైఎస్సార్సీపీ వ్యూహం మునుపటి కంటే చాలా భిన్నంగా ఉంది. ప్రతీ స్థానానికి సంబంధించి ప్రతిపాదించిన అభ్యర్థుల బలాబలాలను జగన్ స్వయంగా పరిశీలిస్తున్నారు. అభ్యర్థి పార్టీకి ఎంత విధేయుడు? కేసులకు భయపడకుండా నిలబడగలడా? గెలిచాక పార్టీ మారకుండా ఉంటాడా? అనే అంశాల ఆధారంగానే బి-ఫామ్లు ఖరారు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ ఇన్ఛార్జ్లు సరిగా పనిచేయకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, అధిష్టానం వద్ద ఉన్న సమాచారంతో జిల్లాల నివేదికలను సరిపోల్చుకుంటున్నారు. ఓడినా గెలిచినా బరిలో నిలవడం ద్వారా మాత్రమే పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపవచ్చని జగన్ బలంగా నమ్ముతున్నారు.ఇదే సమయంలో, అధికార తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిలోని అంతర్గత విభేదాలను క్యాష్ చేసుకోవడానికి వైఎస్సార్సీపీ పావులు కదుపుతోంది. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతుండటంతో ఆశావహుల పోటీ కూటమిలో పీక్స్కు చేరింది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు వంటి ప్రధాన కార్పొరేషన్లలో మేయర్ సీటు కోసం టీడీపీలోని బలమైన వర్గాలు, జనసేన నేతల మధ్య టికెట్ల పోరు తీవ్రమవుతోంది. కూటమిలో కిందిస్థాయి నాయకుల మధ్య సమన్వయం కుదరడం అంత తేలిక కాదన్న విషయాన్ని గుర్తించిన వైఎస్సార్సీపీ, అక్కడ ముదిరే విభేదాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని భావిస్తోంది.ఈ మైండ్ గేమ్లో భాగముగానే వైఎస్సార్సీపీ తమ మేయర్, చైర్మన్ అభ్యర్థుల పేర్లను ముందే ప్రకటించకుండా గుంభనంగా వ్యవహరిస్తోంది.

కూటమిలో టికెట్ దక్కని అసంతృప్త నేతలు, లేదా భాగస్వామ్య పక్షాల మధ్య కుదరని పొత్తుల వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను గమనించిన తర్వాతే తమ అభ్యర్థులను ఖరారు చేయాలనేది జగన్ ఆలోచన. అంతేకాకుండా, ముందుగానే తమ అభ్యర్థుల పేర్లు బయటపెడితే అధికార యంత్రాంగం ద్వారా వారి ఆర్థిక మూలాలపై దెబ్బకొడతారనే వ్యూహాత్మక భయం కూడా వైఎస్సార్సీపీని ముందస్తు ప్రకటనలు చేయకుండా అడ్డుకుంటోంది. సోషల్ మీడియాలోనూ కూటమి వైఫల్యాలను, కిందిస్థాయి నేతల ఘర్షణలను హైలైట్ చేస్తూ వైఎస్సార్సీపీ డిజిటల్ వింగ్ విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది.

పోటీ నుంచి తప్పుకుంటే పార్టీ ఆనవాళ్లు కోల్పోతాం అన్న సంకేతాన్ని జగన్ బలంగా పంపడంతో, క్షేత్రస్థాయి నాయకులు కూడా ఈ ఎన్నికలను తమ ఉనికికి పరీక్షగా భావించి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కూటమి కట్టడిని దాటుకుని స్థానిక సంస్థల్లో సత్తా చాటడం వైఎస్సార్సీపీకి అంత సులువైన విషయం కాదు. అయినప్పటికీ, ప్రత్యక్ష ఎన్నికల్లో కూటమి నేతల విభేదాలను ఆసరాగా చేసుకుని లబ్ధి పొందాలనే జగన్ పక్కా లీగల్ ఁ పొలిటికల్ మైండ్ గేమ్ ఏ మేర ఫలిస్తుందో రాబోయే స్థానిక ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

వైసీపీలో జలధార వణుకు

కడప, : కడప జిల్లా ప్రొద్దుటూరు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుపెట్టి అమరజీవి జలధార పథకానికి శ్రీకారం చుట్టడం చూసి తాడేపల్లి సహా స్థానిక వైసీపీ నేతలకు గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయింది. పల్లెల్లోని ప్రతి గడపకూ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చి దాహం తీర్చే బృహత్తర కార్యక్రమం తమ ఇలాకాలో మొదలవుతుంటే.. అయ్యో, వీళ్లు ఇంత మంచి పని చేస్తే ఇక కడప గడ్డపై మా ఉనికేం కావాలి.. మా ప్యాలెస్ పలుకుబడి ఏమైపోవాలి అన్న భయం వైసీపీ నేతలను నిలువునా దహించివేస్తోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక, ప్రజల్లో తమ పరపతి ఎక్కడ గల్లంతవుతుందోనన్న బెంగతో చిత్రవిచిత్ర విన్యాసాలకు తెరలేపారు. తాము అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రాయలసీమకు చేసిందేమీ లేకపోయినా.. ఇప్పుడు కూటమి సర్కార్ రాయలసీమ రైజింగ్ కింద సుమారు లక్ష కోట్ల భారీ ప్రణాళికతో హార్టికల్చర్ హబ్, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుడుతుంటే వైసీపీ తట్టుకోలేకపోతోంది. ప్రభుత్వం ఒక విజన్తో అడుగులు వేస్తుంటే, దాన్ని డైవర్ట్ చేసేందుకు తమదైన ఫేక్ ఫ్యాక్టరీకి పనిచెప్పారు. ప్రొద్దుటూరు పరిసరాల్లో అర్ధరాత్రి వేళ దొంగచాటుగా వెళ్లి.. పంటలు ఎండిపోతున్నాయి.. రూ. లక్ష కోట్లు ఎక్కడ అంటూ వింత పోస్టర్లు పొలాల్లో పెట్టారు.

ఆ వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఇందులో అసలైన కామెడీ ఏమిటంటే.. ఆ పోస్టర్లు వేసింది తామేనని చెప్పుకునే కనీస దమ్ము, ధైర్యం కూడా వైసీపీ నేతలకు లేకపోవడమే!పోస్టర్ల కింద దర్జాగా పార్టీ పేరు గానీ, పార్టీ గుర్తు గానీ పెట్టుకోలేక.. రాయలసీమ రైతులు అనే ముసుగు తగిలించుకుని దొం గచాటు రాజకీయం నడుపుతున్నారు. ఆ పోస్టర్లు వేయించింది ఎవరో, ఆ స్క్రిప్ట్ ఎవరిదో పసిగట్టడానికి ప్రజలకు పెద్దగా పరిశోధనలే మీ అక్కర్లేదు. రాజకీయాల్లో విమర్శలు చేయాలంటే గుండెల నిండా ధైర్యం ఉండాలి, కానీ ఇలా రైతుల పేరుతో తెరవెనుక దాక్కుని దొంగ పోస్టర్లు అంటించడం వైసీపీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. ప్రజల ముందుకు వచ్చి మాట్లాడే మొహం లేక, ఇలా ట్యాగ్లైన్ల వెనుక దాక్కోవడం కడప రాజకీయ చరిత్రలోనే ఒక వింత రికార్డు అనే సెటైర్లు వినిపిస్తున్నాయి.జగన్ రెడ్డి అధికారంలో ఉన్నన్నాళ్లూ కడప జిల్లా రైతులే కాదు, చివరకు పులివెం దుల రైతులు కూడా సాగునీరు, తాగునీరు అందక నానా ఇబ్బందులు పడ్డారు. ఆ ఐదేళ్లూ నోరు మెదపని నాయకులు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సీమను సస్యశ్యామలం చేసేందుకు నిధులు సమకూరుస్తుంటే ఓర్వలేకపోతున్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు చేసిందేమీ లేకపోయినా, ఇప్పుడు ఇంటింటికీ కుళాయి నీరు, రైతులకు ఉద్యానవన ప్రాజెక్టులు వస్తుంటే మాత్రం పోస్టర్లు వేసి సంతృప్తి పడుతున్నారు. గ్రామాల్లో ఫ్యాన్ ఖాళీ 2024 ఎన్నికల సమయం లో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన కూటమి సభ కూటమి పార్టీల అభిమానులకు ఒక మధుర జ్ఞాపకం అని చెప్పొచ్చు. పవన్ కళ్యాణ్



ఎంతో ఆవేశంతో వైసీపీ పార్టీ ని పాతాళంలోకి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణ్ కాదు,నా పార్టీ జనసేన కాదు అని పెద్ద సవాల్ విసరడం వంటివి మనం అంత తేలికగా మనం మర్చిపోగలమా చెప్పండి. అప్పట్లో ఈ సవాల్ ని వైసీపీ వాళ్ళు చాలా కామెడీ గా తీసుకున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వాళ్లకు మబ్బులు వీడిపోయాయి. పవన్ కళ్యాణ్ చెప్పిందే చేసాడు కదా అని అప్పుడు బాధపడ్డారు. అయితే అది కేవలం టీజర్ మాత్రమే.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామాల్లో వైసీపీ ని ఖాళీ చేసే వ్యూహాన్ని రచించాడు పవన్ కళ్యాణ్. ఇప్పటికే గ్రామాల్లో వేల సంఖ్యలో వైసీపీ క్యాడర్ జనసేన పార్టీ కి షిఫ్ట్ అవుతూ వస్తోంది. గ్రామీణ ఎన్నికలు మొదల య్యేలోపు వైసీపీ క్యాడర్ మొత్తాన్ని జనసేన కి షిఫ్ట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ వేసాడు పవన్ కళ్యాణ్. ఇదే కనుక జరిగితే జగన్ కి చావుదెబ్బ నే అని చెప్పొచ్చు. మాజీ సీఎం జగన్ తాను గతం లో చేసిన తప్పులు , పొరపాట్లను సరిదిద్దుకొని,ముందుకు వెళ్తే ఈరోజు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. తాను ఇప్పటికీ అద్భుతమైన పాలన ని అందించానని , దొంగ ఈవీఎం లు వాడి కూటమి పార్టీలు అధికారం లోకి వచ్చాయనే ఊహల్లోనే జగన్ మరియు ఆయన అనుచరులు ఉన్నారు. ఇలాంటి ఊహల్లో ఉన్నంత కాలం టీడీపీ , జనసేన పార్టీ లకు తిరుగు ఉండదు అనే చెప్పాలి.విజయనగరం జిల్లాలో వైసీపీ పార్టీ పరిస్థితి ఎలా తయారైందో చూస్తూనే ఉన్నాం.

మన కళ్ల ముందే ఆ పార్టీ కుప్పకూలిపోయింది. వైసీపీ క్యాడర్ మొత్తం ఇప్పుడు టీడీపీ సొంతమైంది. అతి త్వరలోనే బొత్స సత్యనారాయణ జనసేన పార్టీ లో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అదే కనుక జరిగితే విజయనగరం జిల్లాలో వైసీపీ పార్టీ పునాదులతో సహా కొట్టుకుపోయినట్టే అని చెప్పొచ్చు. ఇదే తరహా ఆపరేషన్ ని టీడీపీ , జనసేన అన్ని జిల్లాల్లోనూ చేస్తోంది. ముఖ్యంగా జనసేన పార్టీ లో స్పేస్ ఎక్కువ ఉండడం తో వైసీపీ బడా లీడర్లు చేరుతున్నారు. అనుకున్నది అనుకున్నట్టు చేస్తే వచ్చే ఏడాది లో పాదయాత్ర చేస్తానన్న జగన్ కి చుక్కలు కనిపిస్తాయి. ఎందుకంటే అత్యధిక శాతం వైసీపీ క్యాడర్ టీడీపీ , జనసేన పార్టీల్లో ఉంటాయి , పాదయాత్ర కి కావాల్సినంత డబ్బు పెట్టే నాయకులు కూడా ఉండరు. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.



వైల్డ్ కార్డ్ ఎంట్రీలపైనే జగన్ ఆశలు

విశాఖపట్టణం, నెల్లూరు, : వైసీపీలో వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. జగన్ కూడా వైయస్ వారసుడే కాబట్టి.. పైగా ఆయన పేరు చెప్పుకునే పార్టీకి పేరు పెట్టుకున్నారు. వైయస్ పేరు లేకుంటే జగన్ కు ఈరోజుకు కూడా గుర్తింపు లేదు. ఎందుకంటే రాజశేఖర్ రెడ్డి వేసిన రాజకీయ పునాదులు అటువంటివి. జగన్ పార్టీలో కూడా వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. అందువల్లే ఆపార్టీలో ఉన్న నాయకులు తమ వారసులను లేదా బంధువులను.. ఇతర అనుచరులను రాజకీయాల్లోకి తీసుకొస్తూ ఉంటారు.ప్రస్తుతం ఏపీలో పురపాలక ఎన్నికలు జరగబోతున్నాయి. వైసిపి ఇప్పుడు అధికారం లేదు. అలాగని పూర్తిగా హ్యాండ్సప్ అవ్వకుండా.. గట్టిగా పోరాటం చేయాలని నేతలు నిర్ణయించుకున్నారు. అందువల్లే కీలకమైన నగర పాలకాలలో పోటీకి సై అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. నాడు విశాఖపట్నం.. గుంటూరు.. నెల్లూరు నగర పాలకాలను వైసిపి దక్కించుకుంది.

అయితే ఈసారి కూడా ఆ మూడు స్థానాల మీద గట్టిగా దృష్టి సారించినట్టు సమాచారం.. అందువల్లే ఈ మూడు కార్పొరేషన్లలో కొత్త పేర్లు తెరమీదకి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది.విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష.. గుంటూరు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక.. నెల్లూరు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్లు వినిపిస్తున్నాయి. విశాఖపట్నం వైసిపికి కీలకమైన రాజకీయ కేంద్రం. ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పొలిటికల్గా యాక్టివ్ గా ఉన్న అనూషకు ఇటీవల భీమిలి సెగ్మెంట్ బాధితులు అప్పగించింది పార్టీ. వాస్తవానికి ఆమెను జిల్లా పరిషత్ కు పోటీ చేయించే ఆలోచనలో బొత్స ఉన్నారని చర్చ కూడా నడిచింది. ఆ తర్వాత రాజకీయ పరిణామాలు వేరే విధంగా మారిపోయాయి. దీంతో భీమిలి అనూష చేతికి సొంతమయ్యాయి. భీమిలిలో పార్టీని బలోపేతం చేస్తూనే.. విశాఖ మేయర్ పీఠం రేసులో అనూషను నిలబడితే ఎలా ఉంటుందనే ఆలోచన వైసీపీకి వచ్చినట్టు తెలుస్తోంది.ఇక గుంటూరు కార్పొరేషన్ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక పేరు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఈమె తండ్రికి సపోర్ట్ గా నిలుస్తున్నారు. ఆమధ్య రాంబాబు కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చర్చకు దారి తీసినప్పుడు మౌనిక పొలిటికల్ స్క్రీన్ మీదకి వచ్చారు. నాడు ఆమె తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. ఇక అధికార పక్షానికి గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు. నాడు రాంబాబుకు సరైన వారసురాలు దొరికిందని రాజకీయవర్గాలలో చర్చ మొదలైంది. రాంబాబు ఆ మధ్య జైలుకు వెళ్లిన తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. ఆ తర్వాత మౌనిక అంతగా కనిపించలేదు.

అయినా సరే ఆమెనే గుంటూరుకు దించితే బాగుంటుంది అని చర్చ నడుస్తోంది.నెల్లూరు కార్పొరేషన్ విషయానికొస్తే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేరు వినిపిస్తోంది. గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయిన సమయంలో పూజిత తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. రాజకీయంగా స్పందించారు. ప్రస్తుతం ఆమె వైసీపీ మహిళా విభాగం సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు. అనూష, మౌనికతో పోల్చి చూస్తే పూజిత పార్టీ వ్యవహారాలలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాత్రలు పోషిస్తున్నారు. రాజకీయంగా యాక్టివ్గా కొనసాగుతున్నారు.. సో ఈ దగ్గర 3 ముఖ్యమైన కార్పొరేషన్లలో ముగ్గురు వారసురాళ్లను రంగంలోకి దింపితే.. క్యాడర్లో కూడా ఉత్సాహం పెరుగుతుందని వైసీపీ పెద్దలు భావిస్తున్నారు.. తండ్రులకు సీనియారిటీ ఉండడం.. కుమార్తెలు కూడా దూకుడుగా ఉండడంతో రాజకీయంగా కలిసి వస్తుందని వైసీపీ అధిష్టానం భావిస్తుంది. అయితే ఇంతవరకు రిజర్వేషన్లు తేలలేదు కాబట్టి.. రాజకీయ సమీకరణాలు.. కేడర్ అభిప్రాయాలు.. ఇతర విషయాలను పరిశీలనలోకి తీసుకున్న తర్వాత వీరి ముగ్గురి పోటీ గురించి అసలు విషయాలు బయటకు తెలుస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కులం, ఆదాయం సర్టిఫికెట్లకు రూ.3 వేలు.. ఫ్యామిలీ సర్టిఫికెట్కు రూ.5 వేలు..?

ధ్రువీకరణ పత్రాలకూ ముడుపులా..?

తొర్రూరు: ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించాల్సిన రెవెన్యూ శాఖ అధికారుల తీరుపై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలతోపాటు ఫ్యామిలీ సర్టిఫికెట్ల జారీకి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై హరిపిరాల గ్రామస్తులు తొర్రూరు తహసీల్దార్ గడిల శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు.గ్రామస్తుల ఆరోపణల ప్రకారం.. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు, ఫ్యామిలీ సర్టిఫికెట్ల కోసం రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు డబ్బులు అడుగుతున్నారని పేర్కొన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నా వివిధ కారణాలతో తిరస్కరించడం, అనంతరం సంబంధిత కార్యాలయాలను ఆశ్రయిస్తే డబ్బులు చెల్లించిన తర్వాత పనులు పూర్తవుతున్నాయని వాపోయారు. కొన్ని సందర్భాల్లో సర్టిఫికెట్లపై సంతకాల కోసం కూడా డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు.

హరిపిరాల, కర్కాల గ్రామాలకు జీపీఓగా పనిచేస్తున్న గాదరబోయిన అచ్చయ్యపై గతంలోనూ ఫిర్యాదులు వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. తాజాగా హరిపిరాల గ్రామస్థులు ఆయనను మార్చాలని కోరుతూ తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తులను తిరస్కరించడం, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, అనంతరం డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టాలని కోరారు.హరిపిరాల గ్రామానికి చెందిన మిట్టకోల అశోక్ తనకు ఎదురైన అనుభవాన్ని వివరించారు.

తన పెద్దనాన్న మిట్టకోలా నారాయణకు సంబంధించిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో రూ.2 వేలు తీసుకున్నారని, అనంతరం ఫోన్పే ద్వారా మరో రూ.వెయ్యి పంపించినట్లు చెప్పారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ కాలేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి సర్టిఫికెట్ ఇప్పించాలని ఉన్నతాధికారులను కోరారు. జీపీఓ గాదరబోయిన అచ్చయ్యపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిస్తామని తొర్రూరు తహసీల్దార్ గడిల శ్రీనివాస్ తెలిపారు. గతంలోనూ ఆయనపై ఫిర్యాదులు తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వ సేవల విషయంలో అక్రమాలకు, అవకతవకలకు తావు లేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు హరిపిరాల జీపీఓను మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

యాలాల సహకార సంఘంలో రైస్ మిల్లు మిషనరీ కొనుగోలు పై జిల్లా అధికారుల విచారణ

జిల్లా విచారణ అధికారుల ఎదుట హాజరైన వైస్ చైర్మన్ వడ్డే రాములు తన సంతకం ఫోర్జరీ చేసి తనకు తెలియకుండానే పత్రాలు, బిల్లులు రూపొందించి బిల్లులు తీసుకున్నారంటూ ఆరోపణఫోర్జరీపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని వడ్డే రాములు వెల్లడి వికారాబాద్ జిల్లా యాలాల సహకార సంఘంలో రైస్ మిల్లు మిషనరీ కొనుగోలు వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.రైస్ మిల్లు మిషనరీ కొనుగోలులో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు రావడంతో.. జిల్లా స్థాయి అధికారులు గత నెలలో నోటీసులు అందజేసి నేడు విచారణకే రమ్మని సామాన్లు జారీ చేశారు దీంతోఈ నేపథ్యంలో.. యాలాల సహకార సంఘం వైస్ చైర్మన్ వడ్డే రాములు సోమవారం జిల్లా విచారణ అధికారులఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రాములు జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు.మిషనరీ కొనుగోలుకు సంబంధించిన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.ముఖ్యంగా.. మిషనరీ కొనుగోలుకు సంబంధించిన బిల్లుల వ్యవహారంలో తన సంతకాన్ని ఫోర్జరీ చేసి బిల్లులు తీసుకున్నారని వడ్డే రాములు ఆరోపించారు.తనకు ఎలాంటి సమాచారం లేకుండా.. తన సంతకాన్ని ఉపయోగించి పత్రాలు, బిల్లులు రూపొందించినట్లు విచారణ అధికారులకు వివరించినట్లు చెప్పారు.ఈ వ్యవహారానికి సంబంధించి తన వద్ద ఉన్న వివరాలు, ఆధారాలను విచారణ అధికారులకు అందజేసినట్లు తెలిపారు.రైస్ మిల్లు మిషనరీ కొనుగోలు, బిల్లుల చెల్లింపులు,సంతకాల వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు.అదేవిధంగా.. తన సంతకం ఫోర్జరీ చేసిన అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వడ్డే రాములు తెలిపారు.తన సంతకం ఫోర్జరీపై జిల్లా ఎస్పీతో పాటు సంబంధిత అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. మిషనరీ కొనుగోలు నుంచి బిల్లుల చెల్లింపుల వరకు.. మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిగితే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన పేర్కొన్నారు.కాగా.. యాలాల సహకార సంఘానికి సంబంధించిన ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.విచారణలో అధికారులు పరిశీలించే పత్రాలు, బిల్లులు, సంతకాల ఆధారంగా తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.అయితే.. వడ్డే రాములు చేసిన ఆరోపణలపై సంబంధిత సహకార సంఘం అధికారులు, ఇతర బాధ్యుల వివరణ ఇంకా వెలువడాల్సి ఉంది.విచారణ పూర్తయి.. అధికారులు అధికారికంగా వాస్తవాలను వెల్లడించిన తర్వాతే ఈ వ్యవహారంలో అసలు నిజానిజాలు తేలనున్నాయి.

జనసేన వైపు వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు క్యూ కడుతున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో పాటు, ఏపీ సర్కార్‌లో ఉప ముఖ్యమంత్రిగా ఆయన పెంచుకున్న రాజకీయ గ్రాఫ్ ఈ చేరికలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి నాయకులు వరుసగా వచ్చి చేరుతుండటం వల్ల జనసేనకు రాజకీయంగా కొత్త ఊపు, ఒక బలమైన పొలిటికల్ మూమెంటం లభిస్తోంది. అయితే, ఈ చేరికలు పార్టీని నిజంగా ఒక ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా మారుస్తాయా? లేక కేవలం తాత్కాలిక హడావుడికే పరిమితమవుతాయా ? ఏ రాజకీయ పార్టీకైనా నాయకులు, కేడర్ వరుసగా రావడం అనేది ప్రజాక్షేత్రంలో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. వైఎస్సార్‌సీపీ నుంచి నేతలు జనసేనలోకి రావడం ద్వారా రాష్ట్రంలో భవిష్యత్తు జనసేనదే అన్న అభిప్రాయం ప్రజల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ బలపడుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను పెంచడానికి, ద్వితీయ శ్రేణి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఉపయోగపడుతుంది. ఈ చేరికల వల్ల రాజకీయ మూమెంటం వచ్చినప్పటికీ, జనసేన ప్రస్తుతం టిడిపి-జనసేన-బీజేపీ అధికార కూటమి లో భాగంగా ఉంది. ఒక పార్టీ అధికార కూటమిలో ఉంటూ సొంతంగా ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని, స్వతంత్ర ప్రత్యామ్నాయ శక్తిని ఆక్రమించడం సాధ్యం కాదు. ప్రభుత్వం సాధించే విజయాల్లో భాగస్వామ్యంతో పాటు, ప్రభుత్వ వ్యతిరేకత వస్తే దాని ప్రభావం కూడా జనసేనపై పడుతుంది. అందువల్ల ఎంతమంది నాయకులు చేరినా, కూటమి పరిధిలోనే పవన్ కళ్యాణ్ రాజకీయం చేయాల్సి ఉంటుంది.ఎంతమంది వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు , దిగ్గజ నాయకులు జనసేన కండువా కప్పుకున్నా, ఎన్నికల సమయానికి వచ్చేసరికి పొత్తుల ధర్మం ప్రధాన అడ్డంకిగా మారుతుంది. కూటమి ఒప్పందం ప్రకారం జనసేనకు పరిమిత సంఖ్యలోనే స్థానాలు దక్కే అవకాశం ఉంటుంది. దాంతో, కొత్తగా చేరిన సీనియర్ నేతలందరికీ టికెట్లు కేటాయించడం పవన్ కళ్యాణ్‌కు కత్తిమీద సాములా మారుతుంది. టికెట్లు దక్కని నాయకులు మళ్లీ అసంతృప్తికి గురై పార్టీ మారే లేదా తిరుగుబాటు చేసే ప్రమాదం కూడా ఉంది. జనసేనలో ఈ చేరికలు పూర్తి స్థాయిలో ఉపయోగపడాలంటే, ఆ పార్టీ భవిష్యత్తులో కూటమి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా పోటీ చేసే పరిస్థితి కి ఎదగాలి. కూటమికి అతీతంగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠం లక్ష్యంగా జనసేన ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా మారినప్పుడే ఈ నేతల చేరికలు నిజమైన సీట్లుగా, ఓట్లుగా మారతాయి. లేకపోతే, టీడీపీ కేటాయించే కొన్ని సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది.మరో కీలకమైన అంశం ఏంటంటే.. మొదటి నుంచీ పవన్ కళ్యాణ్ వెంట ఉండి, పార్టీ కోసం కష్టపడిన జనసైనికులు , సిద్ధాంతపరమైన కార్యకర్తలు ఉన్నారు. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నుంచి వస్తున్న నాయకులు ఎక్కువ భాగం అధికారంలో ఉండగా ప్రయోజనాలు పొందినవారే. అకస్మాత్తుగా పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు ప్రాధాన్యత ఇస్తే, పాత కేడర్‌లో అసంతృప్తి రగిలే అవకాశం ఉంది. ఈ పాత-కొత్త నేతల మధ్య సమన్వయం కుదర్చడం జనసేన అధిష్టానానికి పెద్ద పరీక్షగా మారనుంది వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలోకి వరుస చేరికలు పార్టీ వృద్ధికి మంచి సంకేతమే అయినా, అది కేవలం పొలిటికల్ మూమెంటం వరకే పరిమితమవుతుంది. పవన్ కళ్యాణ్ తన పొత్తుల వ్యూహాన్ని, భవిష్యత్ రాజకీయ ప్రణాళికను స్పష్టంగా రూ పొందించుకుంటే తప్ప, ఈ నాయకుల బలం సీట్ల రూపంలోకి మారడం కష్టం. కూటమి పరిమితులను దాటుకొని జనసేన తన సొంత జెండాపై ఏ మేర అధికారాన్ని డిమాండ్ చేయగలదనే దానిపైనే ఈ చేరికల అసలు ఫలితం ఆధారపడి ఉంటుంది.

తెలంగాణలో అపార్ట్‌మెంట్లకు ఫైర్ ఎన్ఓసీ..
24 మీటర్ల వరకు మినహాయింపు..!



హైదరాబాద్ : తెలంగాణలో కొత్తగా నిర్మించే నివాస అపార్ట్‌మెంట్‌లకు సంబంధించి రాష్ట్ర అగ్నిమాపక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణానికి ముందు తీసుకోవాల్సిన ప్రొవిజనల్ ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం అవసరమైన కనీస ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచింది. ఈ సవరించిన నిబంధన అక్టోబర్ 7వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం, 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నివాస భవనాలు నిర్మాణ అనుమతికి ముందే తప్పనిసరిగా ఫైర్ ఎన్ఓసీ పొందాల్సి ఉండేది. తాజా మార్పుతో 18 నుంచి 24 మీటర్ల మధ్య ఎత్తు ఉండే అపార్ట్‌మెంట్‌లకు (సుమారు 5 నుంచి 7 అంతస్తులు) కేవలం ఎత్తు కారణంగా ప్రొవిజనల్ ఎన్ఓసీ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. అయితే, ఈ సడలింపు కేవలం నివాస భవనాలకు మాత్రమే వర్తిస్తుంది. పాఠశాలలు, ఆసుపత్రులు, హోటళ్లు, హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు వంటి ఇతర భవనాలకు ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక భద్రతా నిబంధనలే కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.బిల్డర్ల సంఘాలతో జరిపిన సంప్రదింపులు, అలాగే ఇటీవల అమల్లోకి వచ్చిన నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ 2026కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఏప్రిల్ 30న నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2016 స్థానంలో 2026ను అమల్లోకి తెచ్చింది. ఈ నూతన జాతీయ ప్రమాణాల్లో నివాస భవనాల అగ్నిమాపక భద్రతకు 24 మీటర్ల ఎత్తును ఒక ముఖ్యమైన కొలమానంగా నిర్దేశించారు.తక్కువ, మధ్యస్థాయి నివాస భవనాలపై నియంత్రణ భారాన్ని తగ్గించి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడమే ఈ మార్పు ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ వివరించారు.అయితే, ఎన్ఓసీ పరిధిలోకి రానంత మాత్రాన భవనాలకు ప్రాథమిక అగ్నిమాపక భద్రతా ప్రమాణాల నుంచి మినహాయింపు ఉండదని అధికారులు తేల్చిచెప్పారు. నిర్మాణ సమయంలో ప్రమాదరహిత నిష్క్రమణ మార్గాలు, అత్యవసర లైటింగ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఎలక్ట్రికల్ భద్రత వంటి ఏర్పాట్లను తనిఖీ చేసేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ అంశంపై కౌన్సిల్ ఫర్ ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి. అంచురి స్పందిస్తూ, కేవలం భవనం ఎత్తు మాత్రమే అగ్నిప్రమాద తీవ్రతను నిర్ణయించదని హెచ్చరించారు. నివాసితుల సాంద్రత, తరలింపు ఏర్పాట్లు, పొగను నియంత్రించే వ్యవస్థలు (స్మోక్ మేనేజ్‌మెంట్), ఫైర్ టెండర్లు భవనంలోకి ప్రవేశించడానికి ఉన్న మార్గాలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 18 నుంచి 24 మీటర్ల ఎత్తు భవనాల్లో కూడా తప్పనిసరిగా సురక్షితమైన మెట్లు, ఎమర్జెన్సీ లైటింగ్, ఫైర్ అలారం వ్యవస్థలు, తగిన అగ్నిమాపక పరికరాలు ఉండాలని ఆయన నొక్కిచెప్పారు. అపార్ట్‌మెంట్లలో మెట్ల మార్గాలను, టెర్రస్‌లను మూసివేయడం, ఉమ్మడి ప్రదేశాల్లో సామాగ్రిని నిల్వ చేయడం, అనధికారిక విద్యుత్ మార్పులు, ఫైర్ టెండర్లకు అడ్డంగా వాహనాలు పార్క్ చేయడం వంటివి పెను ప్రమాదాలకు దారితీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన భద్రతా ప్రమాణాలను నివాసం ప్రారంభించాక కూడా నిరంతరం పాటించాలని వారు సూచిస్తున్నారు. 2025లో తెలంగాణలో 8,860కి పైగా అగ్నిప్రమాదాలు జరిగాయి. వీటిలో 160 మందికి పైగా మరణించారు. ఈ నేపథ్యంలో భద్రతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని నిపుణులు హెచ్చరిస్తున్నారు

హిజ్రాల దందాలో పోలీసులు...!



హైదరాబాద్, : హైదరాబాద్: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. తాజాగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఈఓచి కారును అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వెళ్లింది.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు మహిళల మాదిరిగా చీరలు ధరించి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఈఓచి కారును అడ్డుకుని అందులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నలుగురు కలిసి కారును అడ్డుకోవడంతో వాహనదారుడు ఇబ్బందికి గురైనట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది.ఈ వీడియోపై స్పందించిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనంతరం కారును అడ్డుకున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వారు పురుషులేనని, డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మహిళల మాదిరిగా దుస్తులు ధరించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో డబ్బులు అడుగుతున్న కొందరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు గతంలోనూ వచ్చాయి. కొన్నిసార్లు డబ్బులు ఇవ్వకపోతే ఒత్తిడి చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు.ఇటీవల ఓ గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక మహిళను ఇబ్బంది పెట్టి రూ. 50 వేల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు పెరిగాయి.అయితే ఈ ఘటనలను మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఆపాదించకూడదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. చట్టవిరుద్ధంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.జూబ్లీహిల్స్ ఘటనలో నలుగురి అరెస్టుతో మరోసారి నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బుల వసూళ్ల అంశం చర్చకు వచ్చింది. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వాహనాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. వైరల్ వీడియో ఆధారంగా ప్రారంభమైన ఈ కేసులో తదుపరి దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

వైసీపీకి అభ్యర్థుల కష్టాలు!



నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీకి అనేక ఇబ్బందులున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి వ్యయంతో పాటు అధికార పార్టీని ఎదుర్కొనడం అంత సులువుకాదు. మంచి అభ్యర్థులున్నా అధికార పార్టీని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఎందుకంటే.. అన్ని వైపుల నుంచి వత్తిడులు ఉంటాయి. ప్రజలు సహజంగా అధికార పార్టీ కి మద్దతుగా నిలిచేందుకు ఇష్టపడతారు. దీంతో ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అభ్యర్థుల వ్యయం కూడా వైసీపీకి ఇబ్బందిగా మారనుంది. మరొకవైపు పోలీసు కేసులు, ఇతర ఇబ్బందులు పార్టీ కార్యకర్తలను పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం కూడా అంత సులువు కాదు. ఇవన్నీ అధిగమించడంతో పాటు ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇబ్బందులు కలగొచ్చు. ఆంధ్రప్రదే హైకోర్టు తీర్పు వెలువరించడం మరియు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులు, సవాళ్లు అనేకం ఉన్నాయి. ఎన్నికల వాయిదా ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయ్యే వరకు ఎన్నికలు నిర్వహించకూడదని వైసీపీ వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఆరు వారాల్లోపు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించడంతో వైసీపీ వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. గత సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ క్యాడర్‌లో ఇంకా పూర్తి స్థాయిలో మనోధైర్యం రాలేదని, క్షేత్రస్థాయిలో నాయకులు, అభ్యర్థుల లభ్యతపై సందిగ్ధత ఉందనే చర్చ జరుగుతోంది.అన్ని స్థానాల్లోనూ కచ్చితంగా పోటీ చేయాలని పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ,అధికార కూటమి ప్రభుత్వంలో స్థానికంగా ఎదురుదెబ్బలు తగుల ుతాయనే ఆందోళన కొందరిలో ఉంది. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇష్టపడే అభ్యర్థులు కూడా కొంత కష్టంగానే కనిపిస్తారుఅ భ్యర్థులను బలవంతంగా ఎంపిక చేసినప్పటికీ వారు ఖర్చు పెట్టుకునేం దుకు ముందుకు రారు. అధికార పార్టీకి ధీటుగా తాము ఖర్చు చేయలే మని ముందుగానే చేతులెత్తాస్తారు. అది పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకు భారంగా మారనుంది. ఆర్థిక భారాన్ని ఇన్ ఛార్జులు భరిస్తారా? లేక పార్టీ నాయకత్వం భరిస్తుందా? అన్న దానిపై స్పష్టత లేదు. దీంతో స్థానిక నియోజకవర్గాల ఇన్ ఛార్జులు మాత్రమే ఈ ఖర్చును భరాయించుకోవాల్సి వస్తే పోటీకి అయితే నిలబెడతారు కానీ, ఖర్చు మాత్రం ఎక్కువగా పెట్టరన్నది అందరికీ సత్యమే. ఖర్చు పెట్టని పరిస్థితు ల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ,అందులోనూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవడం అంత సులువు కాదు. అదే ఇప్పుడు వైసీపీకి మైనస్ పాయింట్ గా కనిపిస్తుంది. జగన్ కేంద్ర పార్టీ ఆఫీసులో కూర్చుని ఎన్ని ఆదేశాలు జారీ చేసినప్పటికీ చివరకు ఖర్చు చేయాల్సి రావడం లోకల్ లీడర్లే కావడంతో అంతగా సుముఖంగా ఉండరు. ఇవన్నీ వైసీపీ విజయాలకు బ్రేకులు వేస్తాయన్న విశ్లేషణలు మాత్రం జోరుగా వినిపిస్తున్నాయి

ప్రతిపక్షం స్థాయికి కాక్రోచ్ లు



న్యూఢిల్లీ: భారత జాతీయ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షాలు ఇతరులకు తోక పార్టీలుగా మారిన తీరు దేశ ప్రజాస్వామిక చరిత్రలోనే మును పెన్నడూ చూడని విచిత్ర స్థితిని ఆవిష్కరిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ మొదలుకుని.. ప్రాంతీయ అస్తిత్వాలతో పుట్టుకొచ్చిన విపక్షాల వరకు అన్నీ నేడు స్వయంప్రకటిత కాక్రోచ్ జనతా పార్టీకి తోకలుగా మారిపోయాయి. ప్రజాసమస్యలపై స్వతంత్రంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్మించే సత్తా నశించిపోవడంతో, సోషల్ మీడియా ఆధారిత కాక్రోచ్ బ్యాండ్‌వాగన్‌ను ఎక్కి తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షాలన్నీ తహతహలాడుతున్నాయి. తాము అజెండా నిర్దేశించాల్సింది పోయి, ఒక అపరిపక్వ డిజిటల్ గ్రూప్ వెనుక దాక్కుని యాత్రలు, ధర్నాలు నిర్వహించడం ప్రధాన విపక్షాల రాజకీయ శూన్యతను స్పష్టంగా బయటపెడుతోంది.ఇటీవల ముంబైలోని శివాజీ పార్క్, దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికలుగా కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో జరిగిన నిరసనలను గమనిస్తే ఈ రహస్యం సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికల సంఘంపై నిందలు వేయడమే ఏకైక పనిగా పెట్టుకున్న ఇండియా కూటమి పార్టీలు, నేరుగా తమ పార్టీ జెండాలతో బయటకు వస్తే ప్రజల్లో మైలేజ్ రాదని గ్రహించాయి. అందుకే సీజేపీ అనే బోర్డును ముందుంచి, తెరవెనుక నుంచి కాంగ్రెస్, ఆప్, లెఫ్ట్ తదితర విపక్షాలు ఈ ఉద్యమాలకు తెరతీశాయి. పేరుకు యువత, జెన్-జీ ఆందోళనలని సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బారికేడ్లను నెట్టి, పోలీసులతో ఘర్షణ పడుతూ అరెస్టులవుతున్న వారిలో అత్యధికులు ఆయా రాజకీయ పార్టీలఅనుబంధ విద్యార్థి, యువజన విభాగాల కార్యకర్తలేనన్నది బహిరంగ రహస్యం.వాస్తవానికి నేటి సరికొత్త తరం యువతకు తమ కెరీర్, నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, స్టార్టప్‌లే ప్రధానం తప్ప.. ఇలాంటి రాజకీయ ముసుగుల కోసం నెలల తరబడి రోడ్లెక్కి నిరసనలు చేసే తీరిక,ఆసక్తి ఎంతమాత్రం లేవు. కేవలం కొందరు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా రీల్స్ సరదాతో వైరల్ అవుతున్న హైటెక్ ఆందోళనకారులను అడ్డం పెట్టుకుని, పార్టీల క్యాడర్‌ను తరలించి ఒక కృత్రిమ ప్రజా తిరుగుబాటును సృష్టించేందుకు విపక్షాలు పడరాని పాట్లు పడుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజకీయ ముఖచిత్రంలో అసలైన ప్రధాన ప్రతిపక్షంగా కాక్రోచ్ లే వ్యవహరిస్తుండగా, పార్లమెంట్‌లో కూర్చున్న కాంగ్రెస్ వంటి వ్యవస్థాగత పార్టీలన్నీ నామమాత్రపు డమ్మీలుగా మిగిలిపోయాయి. కేంద్ర ప్రభుత్వాన్ని విధానపరంగా నిలదీయడంలో, పాలనాపరమైన వైఫల్యాలపై ప్రజల్లో బలమైన చర్చను లేవనెత్తడంలో అధికారిక విపక్షాలు ఘోరంగా చేతులెత్తేశాయి.

తమ స్వయంకృతాపరా ధాలతో ప్రజల విశ్వసనీయతను కోల్పోయి, ఇప్పుడు ఒక నాన్-పొలిటి కల్, నాన్-సీరియస్ గ్రూప్ విసిరే ఎంగిలి రొట్టెల కోసం,వారు కల్పించే వేదికల మైలేజ్ కోసం వెంపర్లాడే దుస్థితికి దేశంలోని ప్రతిపక్షాలన్నీ దిగజారాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం తన ప్రధాన ప్రతిపక్ష పాత్రను అధికారికంగానే కాక్రోచ్ జనతా పార్టీకి రాసిచ్చేస్తే మంచిదేమో అన్నసెటైర్లు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో ప్రజల నాడిని పట్టుకుని పోరాడే దమ్ము లేక, ప్రతీదానికీ ఈవీఎంలు,ఎన్నికల సంఘం అంటూ సాకులు వెతుక్కుంటూ కాలం గడిపే పార్టీలకు రాజకీయం చేయడం చేతకానట్లే.

సీఈసీ నుంచి జ్ఞానేశ్వర్‌ను తొలగించి, అరెస్ట్ చేయాలి..

మెదక్ : సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్వర్‌ను తొలగించి అరెస్టు చేయాలని డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్ ఎదుట సిఈసి జ్ఞానేశ్వర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి డిసిసి అధ్యక్షుడితో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ ల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణే లక్ష్యంగా ప్రజలను చైతన్య వరిచేందుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు.రాజ్యాంగ వ్యవస్థలపై ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒత్తిడితో రాజ్యాంగ సంస్థల స్వతంత్రతకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు వేసే అవకాశం కల్పించడం ఎన్నికల వ్యవస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించ బడకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాలపై ప్రజల్లో అనుమానాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు. ఓటు హక్కుకు భంగం కలిగించే ఏ చర్యనైనా ప్రజాస్వామ్య పరిరక్షణ కోణంలో ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు పరిరక్షణ ఉద్యమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయబోమని వారు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాలు, బూత్ స్థాయిలో ప్రజలను చైతన్యపరచడంతో పాటు, అవసరమైతే దేశ రాజధాని ఢిల్లీ వరకు ఉద్యమాన్ని తీసుకెళ్తామని తెలిపారు.అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాల్లో ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, ఏవైనా తప్పులు గుర్తిస్తే చట్టబద్ధమైన మార్గాల్లో సరిదిద్దుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఓటు హక్కు అనేది కేవలం ఎన్నికల్లో ఓటు వేయడానికి మాత్రమే పరిమితం కాదని, ప్రజాస్వామ్యంలో పౌరుడి భాగస్వామ్యానికి అది పునాది అని పేర్కొన్నారు. ప్రతి ఓటరుకు సమాన గౌరవం, సమాన హక్కులు కల్పించాలన్నదే తమ పోరాట లక్ష్యమన్నారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన వ్యవహారంలో జ్ఞానేశ్వర్ పాత్రపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసిన నేతలు ఆయనను ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తొలగించాలని, అరెస్ట్ చేసి విచారించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ అంశంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారితనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.ఆరోపణలపై సంబంధిత సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడం, వివరాల్లో తప్పులు ఉండటం వంటి సమస్యలను అర్హులైన పౌరులు నిర్లక్ష్యం చేయకూడదని వారు సూచించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఎన్నికల అధికారులను సంప్రదించి తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడతామన్నారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి రాజు యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి,మల్లప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామ్ గౌడ్,పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షులు గంగాధర్ కాంగ్రెస్ నాయకులు రాగి అశోక్, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్ గౌడ్, మహేందర్ రెడ్డి, సిపిఎం నాయకులు మల్లేశం, బాలమణి, షౌకత్ అలీ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మందుబాబుల్లో తెలంగాణ టాప్..!
15 ఏళ్లకే గ్లాసు బద్దలు కొడుతున్నారు..?



హైదరాబాద్: మద్యం వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 15 ఏళ్ల పైబడిన పురుషుల్లో ఏకంగా 43.9 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు ఔఈఊఐ-6 సర్వే గణాంకాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా ఇదే వయసు పురుషుల్లో మద్యం వినియోగం సగటు 18.9 శాతంగా ఉండగా.. తెలంగాణలో నమోదైన శాతం దానికి రెండింతలకు పైగా ఉండటం గమనార్హం. ఈ గణాంకాలు రాష్ట్రంలో మద్యం వినియోగం ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి.ఔఈఊఐ-6 గణాంకాల ప్రకారం.. మద్యం వినియోగంలో తెలంగాణ తర్వాత రాజస్థాన్ రెండో స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో 15 ఏళ్ల పైబడిన పురుషుల్లో 42.2 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు నమోదైంది. 38.3 శాతంతో ఛత్తీస్‌గఢ్ మూడో స్థానంలో ఉండగా.. 33.6 శాతంతో జార్ఖండ్ నాలుగో స్థానంలో, 26.9 శాతంతో మధ్యప్రదేశ్ ఐదో స్థానంలో నిలిచాయి. ఈ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మద్యం వినియోగం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.తెలంగాణలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మద్యం వినియోగం అధికంగా ఉండటం మరో కీలక అంశంగా మారింది. పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్ల పైబడిన పురుషుల్లో మద్యం వినియోగం 36.3 శాతంగా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 46.6 శాతంగా నమోదైంది. అంటే నగరాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే వారి శాతం దాదాపు 10 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు, ప్రజారోగ్య చర్యలు మరింత అవసరమనే చర్చకు ఈ గణాంకాలు దారితీస్తున్నాయి.మద్యం వినియోగం పురుషులకు మాత్రమే పరిమితం కావడం లేదని ఔఈఊఐ-6 గణాంకాలు సూచిస్తున్నాయి. మహిళల్లోనూ మద్యం సేవించే వారి శాతం నమోదైంది. తెలంగాణలో మహిళల మద్యం వినియోగం 7.1 శాతంగా ఉండగా.. ఈ విభాగంలో రాజస్థాన్ 19.9 శాతంతో మొదటి స్థానంలో ఉంది. తెలంగాణ 7.1 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ఛత్తీస్‌గఢ్‌లో 5.7 శాతం, జార్ఖండ్‌లో 5.5 శాతం, మధ్యప్రదేశ్‌లో 1.6శాతం మహిళలు మద్యం సేవిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.మొత్తంగా చూస్తే తెలంగాణలో పురుషుల్లో మద్యం వినియోగం జాతీయ సగటుతో పోలిస్తే చాలా అధికంగా ఉండటం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం మరింత ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగించే అంశంగా మారింది. మహిళల్లోనూ వినియోగం పెరుగుతున్నట్లు కనిపించడం మరో ముఖ్య పరిణామం. మద్యం అధికంగా తీసుకోవడం కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్యం, సామాజిక జీవనంపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో.. ఈ గణాంకాల నేపథ్యంలో మద్యం వినియోగ నియంత్రణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రూ. 80కి చేరిన సన్నబియ్యం



నల్గొండ: సన్న బియ్యం ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే కిలో సన్న బియ్యం ధర ఏకంగా 25% మేర పెరిగింది. గతంలో కిలో రూ.50 నుంచి రూ.55 మధ్య ఉన్న ధరలు, ఇప్పుడు రూ.65 నుంచి రూ.83 వరకు చేరాయి. లో క్వాలిటీ సన్నరకం బియ్యం సైతం రూ.60కి పైగా ధర పలుకుతున్నాయి. ఎల్‌నినో ఎఫెక్ట్, వర్షాలు లేక ధాన్యం దిగుబడి తగ్గడం, యాసంగి సాగు విస్తీర్ణం తగ్గడంతో ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. తెలంగాణలో పండుతున్న సన్నరకం ధాన్యానికి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో భారీ డిమాండ్ ఉంది. కోతలు మొదలవ్వగానే ఆయా రాష్ట్రాల వ్యాపారులు పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు తరలిస్తుండటంతో స్థానికంగా కొరత ఏర్పడుతుంది. గతంలో మిల్లర్లు వ్యాపారులకు గడువు ఇచ్చేవారు. ప్రస్తుతం నగదు చెల్లించిన తర్వాతే బియ్యం ఇస్తుండటంతో రిటైల్ షాపుల యజమానులు ధరలు భారీగా పెంచుతున్నారు. పౌరసరఫరాల సంస్థ గత ఖరీఫ్‌లో సేకరించిన ధాన్యంలో మిగులు, కస్టమ్ మిల్లింగ్ రైస్‌లో అక్రమాలు జరగడం మార్కెట్‌ను దెబ్బతీస్తున్నాయి. విజిలెన్స్ తనిఖీల్లో రూ.2,000 కోట్ల విలువైన ధాన్యం మాయమైనట్లు తేలింది.కొందరు మిల్లర్లు ప్రభుత్వ మేలు రకం ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు విక్రయించి, నాణ్యత లేని ధాన్యాన్ని, రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులకు తరలించి ధరల పెరుగుదలకు పరోక్ష కారణమవుతున్నాయి.
బియ్యం ధరలు (25 కిలోలు) లలిత సోనామసూరి:
కిలో రూ.71.33 కర్నూలు సోనామసూరి: కిలో రూ.70 హెచ్‌ఎంటీ రా రైస్: కిలో రూ.69 -రూ.78 పొరుగు రాష్ట్రాల వ్యాపారులు సన్నధాన్యం సేకరించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించాలి. బియ్యం అక్రమ నిల్వలు, మిల్లుల్లో రీసైక్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలి. ధాన్యం కేటాయింపుల సమయంలో మిల్లుల సామర్థ్యం, ఖాళీలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రేషన్ సన్నబియ్యంలో నూకల శాతాన్ని తగ్గించడం ద్వారా ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఒకవైపు సంక్షేమ పథకాల అమలు, మరోవైపు పేరుకుపోయిన రూ. 65,000 కోట్లకు పైగా సర్వీస్, డెవలప్‌మెంట్ బకాయిలను సమతుల్యం చేసుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అత్యంత సంక్లిష్టమైన సవాలుగా మారింది. పన్నుయేతర ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రాధాన్యతా ప్రాజెక్టులను సవరిస్తూ క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణను పాటించకపోతే.. ఈ బకాయిల సుడిగుండం రాష్ట్ర యంత్రాంగాన్ని మరింత ప్రతిష్టంభనలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

రూ. 65 వేల కోట్ల పెండింగ్ బిల్లులు!
- రేవంత్ ప్రభుత్వానికి ఆర్థిక సవాల్!



హైదరాబాద్, : తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. డిసెంబర్ 2023లో బాధ్యతలు చేపట్టిన నాటికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా లభించిన రూ. 40,000 కోట్ల మేర పాత బిల్లులను క్లియర్ చేయడం కొత్త ప్రభుత్వానికి పెద్ద బాధ్యతగా మారింది. అందులోంచి ప్రాథమికంగా దాదాపు రూ. 8,000 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించినప్పటికీ, నిరంతరం సమకూరుతున్న కొత్త బిల్లులు, పరిపాలనా వ్యయాల కారణంగా పెండింగ్ బిల్లుల భారం తగ్గే బదులు రెట్టింపైంది. ప్రస్తుతం కాంట్రాక్టర్లు, మాజీ సర్పంచులు, సరఫరాదారుల బకాయిలే ఏకంగా రూ. 51,000 కోట్లు దాటిపోవడం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య పరిస్థితికి అద్దం పడుతోంది.రోడ్లు, నీటిపారుదల, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచులు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ చెల్లింపులు నిలిచిపోవడంతో బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక కాంట్రాక్టింగ్ రంగానికి చెందిన చిన్న, మధ్యతరహా వ్యాపారులు సంక్షోభంలో కూరుకుపోయారు. ఇదివరకు చేపట్టిన పనులకే నిధులు విడుదల కాకపోవడంతో నూతన అభివృద్ధి పనుల నిమిత్తం టెండర్లు పిలిచేందుకు లేదా కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాల వేగాన్ని తీవ్రంగా మందగించేలా చేస్తోంది.ఈ వరుస బకాయిలకు తోడు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపుల సమస్య మరీ జటిలంగా మారింది. ఆగస్టు 2026 నాటికి ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బందికి చెల్లించాల్సిన మొత్తం బకాయిలు రూ. 14,000 కోట్లకు చేరుకున్నాయి. విధుల్లో ఉన్న సిబ్బందికి చెందిన డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ గ్రాంట్లు రూ. 6,200 కోట్ల మేర పేరుకుపోగా, రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ , పెన్షన్ ప్రయోజనాల బకాయిలు ఏకంగా రూ. 8,000 కోట్లు దాటాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 4,575 కోట్ల బకాయిలను విడుదల చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఈ ఒక్క ఏడాదిలోనే సుమారు 9,000 మంది ఉద్యోగులు విధి నిర్వహణ నుంచి పదవీ విరమణ పొందడంతో గ్రాట్యుటీ, పెన్షన్ ఎన్‌క్యాష్‌మెంట్ భారం కొత్తగా వచ్చి చేరింది.మరోవైపు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మరియు తాత్కాలిక ప్రాతిపదికన సేవలందిస్తున్న ఉద్యోగులకు అందాల్సిన వేతనాల్లో కూడా రూ. 2,000 కోట్ల మేర బకాయిలు ఉండటం క్షేత్రస్థాయి పాలనపై ప్రభావం చూపుతోంది. దీంతో పాటు జులై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న 6 కరువు భత్యం వాయిదాలలో ప్రభుత్వం ఇటీవల 2 వాయిదాలకు ఆమోదం తెలిపినప్పటికీ, ఇంకా మరో 4 డీఏ వాయిదాలు బకాయిల రూపంలోనే వేచి చూస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లో పెన్షన్లు, జీతాల వ్యయం విపరీతంగా పెరగడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. 2023-24 నాటికి రాష్ట్ర మొత్తం బడ్జెట్‌లో జీతాలు, పెన్షన్ల వాటా 17.81 శాతంగా ఉండగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి అది 19.47 శాతానికి పెరిగింది. పన్నుల ఆదాయం, కేంద్ర నిధుల రాక అంచనాల కంటే తగ్గడం, దానికి తోడు రుణాల అసలు, వడ్డీ చెల్లింపులు గరిష్ఠ స్థాయికి చేరడం వల్ల ఖజానాపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. మూలధన వ్యయానికి నిధులు సరిపోక పాత అప్పులు తీర్చడానికే కొత్తగా రుణాలు సేకరించాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతోంది.

బీసీ సీఎం నినాదం వెనుక.....



హైదరాబాద్, : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల రాజకీయం చాలా తేడాగా ఉంటుంది. రేవంత్ రెడ్డి తన రాజకీయ వ్యూహాలతో బీఆర్ఎస్ పార్టీని ముప్పుతిప్పలు పెడుతూంటే.. ఇతర నేతలు మాత్రం కొత్త కొత్త టాపిక్స్‌తో ? స్వయంకృతాపరాధాలతో పార్టీని ఇరుకున పెడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో రాష్ట్రంలో ఒక బలమైన నాయకుడు పార్టీకి ప్రధాన పిల్లర్‌గా ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఆయన చరిష్మా, దూకుడును చూసే ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారన్నది కాదనలేని సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో ఎలాంటి ప్రాతిపదిక లేకుండా, అకస్మాత్తుగా బీసీ సీఎం నినాదాన్ని తెరపైకి తీసుకురావాల్సిన అవసరం కాంగ్రెస్ నాయకులకు ఏమొచ్చింది..? మర్థుడైన నాయకుడు సీఎంగా ఉండి ప్రభుత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సమయంలో, ఇలాంటి వివాదాస్పద నినాదాలు ఎవరి ప్రయోజనాల కోసం?టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అయినా, లేదా పార్టీలోని ఇతర బీసీ నాయకులైనా ముందుగా ప్రజల్లో తమకంటూ ప్రత్యేకమైన ప్రజాదరణ, పలుకుబడి సంపాదించుకోవాలి. కేవలం పదవులను అడ్డంపెట్టుకుని లేదా అధిష్టానం కటాక్షం ఉందనే భ్రమలతో ఎదిగిపోదామంటే రాజకీయాల్లో కుదరదు. రేవంత్ రెడ్డికి దీటుగా ప్రజల్లోకి వెళ్లడం, పార్టీని రాష్ట్రవ్యాప్తంగా గెలిపించగల సత్తాను సొంతంగా నిరూపించుకోవడం ముఖ్యం. తాను కూడా పార్టీని అధికారంలోకి ??వడంలో కీలక పాత్ర పోషించగలను అని ప్రజలకు విశ్వాసం కలిగించిన తర్వాతే సీఎం పదవి లేదా భవిష్యత్తు నాయకత్వం గురించి ఆలోచించాలి. అంతేకాని, క్షేత్రస్థాయిలో ఎలాంటి బలమైన ప్రజాసమద్దతు కూడగట్టుకోకుండా, నేరుగా రాహుల్ గాంధీ తమకు సీఎం పదవి కట్టబెట్టేస్తారనే ఆశతో నినాదం వినిపించడం కాంగ్రెస్‌లోనే సాధ్యం.అసలు ముందుగా పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలి కదా! పార్టీ గెలవకుండా కేవలం పదవుల పంచాయతీలు పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుందనే కనీస స్పృజ్ఞ ఈ నేతలకు ఎందుకు ఉండటం లేదు? రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం దూసుకుపోతుంటే, దానికి తూట్లు పొడిచేలా వర్గపోరును ప్రోత్సహించే ఇటువంటి నినాదాలు పార్టీ శ్రేణుల్లో తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నాయి. ఏమాత్రం కాలానికి తగ్గట్టుగా లేని, ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి అనవసర ప్రచారాల వల్ల పార్టీ బలహీనపడటం మినహా ఒరిగేదేమీ లేదు. ఈ నినాదాలతో ఏ వర్గాన్ని సంతృప్తి పరచాలని చూస్తున్నారో, అసలు దీని వెనుక ఏ లాలూచీ రాజకీయాలున్నాయో ఆ నాయకులకే తెలియాలి.రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, అనవసరమైన కుల సమీకరణాల తెరవెనుక వ్యక్తిగత లబ్ధి కోసం పావులు కదపడం కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం శ్రేయస్కరం కాదని కార్యకర్తలు కూడా గొణుక్కుంటున్నారు. ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల దృష్టి పెట్టకుండా, ఇలాంటి కుర్చీలాటల నినాదాలతో కాలయాపన చేస్తే భవిష్యత్తులో పార్టీ తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. నాయకులు ఈ అర్థంపర్థం లేని ప్రచారాలను మాని, పార్టీ ఐక్యత కోసం, ప్రభుత్వ విజయాల ప్రచారం కోసం పాటుపడాలన్న సూచనలు ఆ పార్టీ కిందిస్థాయి క్యాడర్ నుంచి వస్తున్నాయి.

47 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

కరీంనగర్ : నగర అభివృద్ధి... సంక్షేమానికి మా పాలకవర్గం పెద్దపీట వేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మంగళవారం 47 వ డివిజన్ లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ గాజ రమ శివరాం తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో ఉన్న పెండింగ్ సమస్యలు తనిఖీ చేసి పరిశీలించారు. స్థానిక ప్రజలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను మేయర్ దృష్టికి తేవడంతో స్పందించిన మేయర్ త్వరలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. . కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మా పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి సలహా సూచనలతో నగర ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో పెద్ద పీట వేశామని తెలిపారు. బండి సంజయ్ కుమార్ గారి సూచన మేరకు నగరంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామో అంతకు రెట్టింపుగా ఆడబిడ్డల సంస్కృతి, సాంప్రదాయమైన బతుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు కన్నుల పండగలా సాగే బతుకమ్మ వేడుకలకు 66 డివిజన్లలో బతుకమ్మ పాయింట్ల తో పాటు చివరి రోజు నిమజ్జనం పాయింట్ల వద్ద కూడ భారీ ఏర్పాట్లు చేసి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నగర అభివృద్ధి లో భాగంగా 47 వ డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఎంజిఎఫ్ నిధుల నుండి గతం 20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అంతే కాకుండా 15 ఫైనాన్స్ నిధుల నుండి 25 లక్షల నిధులతో డివిజన్ లో త్వరలోనే మంచి నీటి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టి మూడు కాలనీల్లో ప్రజల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంలో ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసి టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. త్వరలోనే యూసిఎఫ్ నిధులతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందర నగరంగా మార్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మధురఫలం..జాడ ఏదీ?



నిజామాబాద్ : ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం.. మరోవైపు పెరిగిన ఉష్ణోగ్రతలు.. సీతాఫలాల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయిపూత దశలోనే ఇబ్బందులు మొదలై.. పిందెలు రాలిపోతుండటంతో చెట్లకు కాసిన కాయలు కూడా పూర్తిస్థాయిలో ఎదగడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా సీతాఫలాల చెట్లు ఉన్నప్పటికీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాత్రం వీటికి పెట్టింది పేరు. జిల్లాలో గుట్టలు, బంజరు భూములు, అటవీ ప్రాంతాల్లో విస్తారంగా ఉండడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇక్కడ పండిన పండ్లను హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేసేవారు. అలాగే మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీతాఫలాలను ప్రాసెసింగ్ చేసి కంపెనీలకు విక్రయించి ఆదాయం పొందుతారు. ప్రతీ సీజన్ లో సీతాఫలాల సేకరణతోనూ పెద్ద ఎత్తున గ్రామీణ ప్రజలు ఉపాధి పొందుతున్నారు. ఈసారి వాతావరణ పరిస్థితులతో సీతాఫలం దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయి. సకాలంలో వర్షాలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగడంతో పూత, పిందె దశలోనే సీతాఫలం చితికిపోతోంది. కొన్ని పిందెలు రాలిపోగా.. మరికొన్ని కాయలు ఎదగకుండా చెట్లపైనే దెబ్బతిన్నాయి.జూలై నుంచి ఆగస్టు మధ్య పూత పిందెగా మారి, సెప్టెంబర్ మొదటి వారం కల్లా కాయలు పక్యానికి వస్తాయి. కానీ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్సాలు గతి తప్పాయి. రోజుల తరబడి వానలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా చెట్లకు పిందెలు దక్కలేదు. సాధారణంగా ఒక్కో చెట్టుకు 50 నుంచి 60 కాయలు ఉండాలి. కానీ ప్రస్తుతం పదికి మించి కాయలు కనిపించడం లేదు. సీతాఫలం పంటలో పూత నుంచి కాయ తయారయ్యే దశ కీలకం. ఆ సమయంలో తేమ, వర్షపాతం, ఉష్ణోగ్రతలు మారితే పండ్ల ఏర్పాటుపై ప్రభావం పడే అవకాశం ఉంది. వాస్తవంగా సహజంగా పెరిగే సీతాఫలం చెట్ల సంఖ్య కూడా తగ్గుతోంది? దీనికి తోడు ఎల్‌నినో తోడైంది. గుట్టలు తొలగించడం, క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, భూముల వినియోగంలో మార్పులతో సహజ సీతాఫలం చెట్ల విస్తీర్ణం తగ్గుతోంది. ఫలితంగా సాధారణ సంవత్సరాలతో పోలిస్తే ఈసారి సరఫరాపై వాతావరణ ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తోంది.సీతాఫలా దిగుబడి తగ్గడంతో డిమాండ్ పెరిగింది. దీంతో రేట్లు అమాంతం పెరిగాయి. గతేడాది 15 గ్రాముల నుంచి 180 గ్రాముల వరకు ఉన్న ఒక పండు రూ.5 నుంచి రూ.7 వరకు? ఇంకాస్త పెద్దదైతే రూ.8 నుంచి రూ.10 వరకు విక్రయించారు. గంపల లెక్కన అయితే రూ.200 నుంచి రూ.250 వరకు అమ్మారు. ఇక తాజాగా గ్రామీణ ప్రాంతాల కంటే హైదరాబాద్ వంటి పట్టణాల్లో సీతాఫలాల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఒక్కొక్క సీతాఫలాన్ని నాణ్యత, బరువును బట్టి.. ధర 30 నుంచి 50 వరకు అమ్ముతున్నారు. ఇక ఈ సారి ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల కారణంగా సీజనల్ గా ఉపాధి పొందే వారిపైన తీవ్ర ప్రభావం పడింది. సీతాఫలాలను సేకరించే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ సీజన్ లో కష్టకాలం ఎదురవుతోంది. ఆశించిన స్థాయిలో సీతాఫలాల దిగుబడి కనిపించకపోవడంతో ఉపాధి కోల్పోయారు. వీరికి తోడు ఈ పండ్లను సేకరించన తర్వాత ప్రాసెసింగ్ చేసే మహిళ సంఘాలు సైతం ఖాళీగానే కనిపిస్తున్నారు.
గతేడాది ఇదే సమాయానికి దాదాపుగా 60శాతం వరకు సీతాఫలాల ప్రాసెసింగ్ నిర్వహించిన వారికి ఈ సీజన్ లో ఇప్పటివరకు ఒక్క పండు రాలేదు అంటేనే పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఒకప్పుడు గుట్టల దగ్గర.. రోడ్ల పక్కన.. గ్రామీణ ప్రాంతాల్లో సులభంగా కనిపించిన సీతాఫలం.. ఇప్పుడు అరుదుగా మారుతోంది. వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడం.. సహజంగా పెరిగే చెట్ల సంఖ్య పడిపోవడం.. రెండూ కలిసి సీతాఫలం ధరలను పెంచుతున్నాయి. ఎల్‌నినో ప్రభావం తగ్గుతుందా? వచ్చే సీజన్‌లోనైనా సీతాఫలాల వృద్ధికి పరిస్థితులు అనుకూలిస్తాయా చూడాలి

గవర్నర్ కోటలో సోషల్ ఇంజనీరింగ్!



హైదరాబాద్: తెలంగాణ శాసనమండలిలో నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ అవుతున్నాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో ఊహించని స్థాయిలో పోటీ నెలకొంది. ఇటీవలే ప్రకటించిన పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు రెండింటినీ రెడ్డి సామాజికవర్గానికే కేటాయించడంపై సోషల్ మీడియా వేదికగా, పార్టీ శ్రేణుల్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అందుకే సామాజిక సమీకరణాలను దారిలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలోని స్థానాలను పూర్తిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించే వ్యూహంతో ముందుకు వెళ్తోంది.ఈ నామినేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు, త్యాగాలు చేసిన కుటుంబాలకు ప్రాధ్యాన మివ్వాలనే నిర్ణయం బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ తొలితరం ఉద్యమ నేత, ఆత్మగౌరవ ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి గవర్నర్ కోటాలో ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన బాపూజీ కుటుంబానికి, వారి కుమార్తెకు ఈఅవకాశం కల్పించడం ద్వారా అటు ఉద్యమకారులను గౌరవించినట్లవుతుందని, ఇటు కీలకమైన బీసీ ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది.ఈ మూడు స్థానాల భర్తీతో పార్టీలోని అసంతృప్తిని చల్లార్చడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా సామాజిక ప్రాతిపదికను సిద్ధం చేసుకోవాలని అధిష్టానం యోచిస్తోంది.

భారత రైతాంగ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు..?

వ్యవసాయ సంక్షోభ నివారణకు, రైతు ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు ఆదాయ-సామాజిక భద్రత చేకూర్చేందుకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి (సి2 ప్లస్ 50 శాతం) చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలు ప్రకటించాలని 2006 లోనే నివేదిక నిచ్చినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. రైతాంగ సమస్యల పరిష్కారం చేస్తానని 2021 డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన లిఖితపూర్వక హామీని తుంగలో తొక్కడమేకాక, కనీస మద్దతు ధరల విధానానికి మంగళం పాడుతూ "జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం" (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్)ను ప్రకటించి, "పంట ధర ఇన్సూరెన్స్" ముసుగులో ఎం.ఎస్.పి ని ఎత్తివేసే ద్రోహానికి ఎన్డిఎ కేంద్ర ప్రభుత్వం పూనుకొంది. 2000 నుండి 2013 మధ్య కాలంలో ఎం.ఎస్.పి ధరలు తక్కువగా నిర్ణయించబడటం వలన 23 పంటల పైన భారత రైతాంగానికి రూ. 45 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని ఒ.ఇ.సి.డి-ఐ.సి.ఆర్.ఐ.ఇ.ఆర్ సంస్థలు పేర్కొన్నాయి. సగటున ఏటా రైతాంగానికి రూ. 3 లక్షల కోట్లు నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు క్వింటాలు వరి ధాన్యానికి రూ. 766, మొక్కజొన్నకు రూ. 704, జొన్నకు రూ. 1,110, కందికి రూ. 2,874, మినుముకు రూ. 2646, పెసరకు రూ. 2,446, పత్తికి రూ. 2365 చొప్పున నష్టపోతున్నారు. అందుకే చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలను ప్రకటించాలని పట్టుబడుతున్నాం.

ప్రైవేట్ వారికోసమే విద్యుత్ సవరణ చట్టం: వ్యవసాయానికి ఉచిత/తక్కువ టారిఫ్‌తో విద్యుత్, బలహీన వర్గాల పేదలకు రాయితీ విద్యుత్‌లను తొలగించి, మొత్తం ఖర్చులన్నిటితో లెక్కించిన టారిఫ్‌ను, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి, నెలలో ముందుగానే సెల్‌ఫోన్ల తరహా లో బిల్లులు వసూలు చేయాలనే దుష్ట విధానాన్ని ఎన్.డి.ఎ. ప్రభుత్వం తెచ్చింది. అంతేకాక పలు దశాబ్దాల కాలంలో ప్రజల నుండి పన్నుల ధనం, బ్యాంకుల నుండి/పి.ఎఫ్.సి నుండి రుణాలతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, విద్యుదుత్పత్తి సంస్థలు, డిస్కమ్‌లతో సహా కారుచౌకగా (బుక్ వాల్యూకు) ప్రైవేట్ వారికి కట్టబెట్టే ఈ దుష్ట చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం.

విత్తన చట్టం రైతాంగ వ్యతిరేకం: విత్తన చట్టం 1966 లోని లోపాలను సరిచేయడానికి బదులు, విదేశీ విత్తన కంపెనీల ప్రయోజనాలను మెరుగు పరిచేందుకు తీసుకువచ్చిన ఈ చట్టంలో నాణ్యత లేని నకిలీ విత్తనాల వల్ల రైతులకు చేకూరిన నష్టానికి పరిహారం గురించి లేకపోవడం అత్యంత ఆశ్చర్యకరం. బహుళజాతి, విదేశీ విత్తన కంపెనీల తెరచాటు సూచనలతో రూపొందించబడిన ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని అమలు చేయాలి: గ్రామీణ నిరుపేదలకు ఉపాధిని, ఆదాయాన్ని సమకూరుస్తూ, ఆహార భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో గాంధీజీ పేరు తొలగించడమేకాక, రాజ్యాం గం లోని ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, రాష్ట్రాలను సంప్రదించకుండానే 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం ద్వారా దేశంలోని కోట్లాదిమంది నిరుపేదలకు ఎన్.డి.ఎ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని అటకెక్కి ంచడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంగా కనబడుతోంది. అందువలననే వి.బి.గ్రామ్‌జీ పథకాన్ని ఉపసంహరించి...మరికొన్ని మార్పులతో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పంట భూములను లాక్కోవడం ఆపాలి: షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాలు, ఇతర అణగారిన, వెనుకబడిన వర్గాల, పేదల ప్రయోజనాలను పరిరక్షించేందుకు భారత రాజ్యాంగం పేర్కొన్న సూత్రాలను భారత సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులను దృష్టిలో వుంచుకొని, వాటికి భంగం కలుగని రీతిలో భూములను కేటాయించడం అవసరం. కేవలం పారిశ్రామికవేత్తలు కోరిన చోట, కోరినంత విస్తీర్ణాన్ని ఇవ్వాలనుకోవడం తగదు. ప్రజా ప్రయోజనం కోసం మాత్రమే ప్రభుత్వం భూమిని సేకరించాలని, రైతుల పంట పొలాలను, ముఖ్యంగా బలహీన వర్గాలకు ఎసైన్ చేసిన భూములను తీసుకోరాదని డిమాండ్ చేస్తున్నాం.

నూతన జాతీయ సమగ్ర కౌలు చట్టం అవసరం: కౌలు రైతులు అత్యధికంగా భూమి లేని, సన్నకారు, చిన్న రైతులు, బలహీన వర్గాలకు చెందినవారు. కౌలు రైతులకు బ్యాంకులు రుణాలను అందించడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు నీతి ఆయోగ్ సంస్థ "మోడల్ ల్యాండ్ లీజ్ చట్టాన్ని" అమలు చేయాలని రాష్ట్రాలకు పంపించింది. అయితే ఈచట్టం ప్రకారం రైతుతన భూమిని ఫలానా వ్యక్తికి కౌలుకిచ్చినట్లుగా సంతకం చేయాల్సి వుంటుంది. వెనుకటి కాలంలో వున్న కౌలు చట్టాలు రద్దయ్యాయన్న సమాచారం తెలియకపోవడం, తన భూయాజమాన్య హక్కుకు భంగం కలుగుతుందేమోనన్న అనుమానంతో రైతులలో అత్యధికులు సంతకం చేయడానికి ముందుకు రావడం లేదు. ఫలితంగా కౌలు రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద, ధనిక రైతులవద్ద హెచ్చువడ్డీలకు రుణాల తీసుకోవలసిన పరిస్థితులు న్నాయి.

రీ ఎంట్రీకి విజయసాయిరెడ్డి..!



నెల్లూరు, : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రాజధాని ప్రతిపాదన విషయంలో జగన్ చుట్టూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు ఆ పార్టీకి టిడిపి, జనసేన బలమైన ప్రత్యర్థులుగా ఉన్నారు. కానీ ఆ జాబితాలో ఇప్పుడు చాలా పార్టీలు వచ్చి చేరుతున్నాయి. చివరకు ఇప్పటివరకు స్నేహంగా వ్యవహరించిన గులాబీ పార్టీ సైతం రూటు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. అమరావతి రాజధాని విషయంలో పక్కన ఉన్న తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రతికూలత వస్తోంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లు పై చర్చ జరిగిన సమయంలో కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి మాటలు చూస్తే మాత్రం జగన్ పై వ్యతిరేకత ఎలా ఉందో అర్థమవుతుంది. మరోవైపు అది చాలదన్నట్టు జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదనను సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేవారు సైతం దిక్కుమాలిన సలహా అంటూ విరుచుకుపడుతున్నారు. మావిగన్ ప్రతిపాదన అనేది జగన్మోహన్ రెడ్డి సొంత నిర్ణయం అని సజ్జల లాంటి వారు మీడియా ముందుకు వచ్చి చెప్తున్నారు.అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ఫైనల్ అన్నట్టు ఉండేది. జగన్ పై ఈగ వాలితే అంతా పడిపోయేవారు. కానీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చించే క్రమంలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నాయి వివిధ పార్టీలు. కానీ కనీసం కౌంటర్ ఇవ్వలేకపోయారు ఆ పార్టీ నేతలు. నిండు రాజ్యసభలో జగన్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ ఎంపీలు విరుచుకుపడితే ఏం చేస్తున్నట్టు అని ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఇదేనా మీ సమర్థత అంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. ఇక్కడ విజయసాయిరెడ్డి రెండు రకాల లక్ష్యాలను నెరవేర్చుకున్నారు. ఒకటి తనలాంటి వాడు జగన్ వెంట లేకపోవడం లోటు అని సంకేతాలు పంపాడు. కేంద్ర రాజకీయాల్లో వైసీపీకి అత్యవసరంగా ఒక నేత అవసరం అని గుర్తు చేశారు.మరోవైపు కూటమికి వ్యతిరేకంగా ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పించడం ఎంత ముఖ్యమో.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడం అంతే ముఖ్యం అని హెచ్చరిస్తూ స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. కొత్త రాజధాని ప్రతిపాదన కంటే రైతుల సమస్యలపై వైసీపీ పోరాడితే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. అయితే ఇప్పటికీ తాను కూటమికి వ్యతిరేకమని.. అవసరం అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని సంకేతాలు పంపగలరు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన ఆయన తరువాతే ఎందుకో రాజకీయాలు మాట్లాడుతూ వచ్చారు. రాజకీయాలు చేయాలని ఉందని చెప్పుకొచ్చారు. బిజెపిలోకి వెళ్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ కూటమి నుంచి అభ్యంతరాలు రావడంతో ఆయన డిఫెన్స్ లో పడిపోయారు. అందుకే జగన్ ఒప్పుకుంటే తిరిగి వైసీపీలో చేరుతానని సంకేతాలు పంపుతున్నారు. కానీ జగన్ అందుకు ఒప్పుకుంటారో? లేదో? చూడాలి.

జనారణ్యంలోకి జంతువులు



కర్నూలు, : రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెదుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

అమ్రాబాద్‌లో కొత్త అడ్వెంచర్

మహబూబ్ నగర్, : వన్యప్రాణి, ప్రకృతి ప్రేమికులకు తెలంగాణ అటవీ శాఖ తీపి కబురు అందించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో త్వరలోనే 20 కిలోమీటర్ల సరికొత్త 'కౌల్లూ' సఫారీ మార్గాన్ని ప్రారంభించనున్నట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఇందుకోసం రహదారి పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ప్రస్తుతం అమ్రాబాద్‌లో మూడు రకాల సఫారీలు అందుబాటులో ఉన్నాయి. ఫరాహాబాద్ సఫారీ మె?త్తం 16 కి.మీ. ప్రయాణం కాగా... 7 సీట్ల వాహనానికి రూ. 3 వేలు ఛార్జ్ చేస్తున్నారు. గుండం సఫారీ దట్టమైన అడవిలో 35 కి.మీ. ప్రయాణం కాగా..వాహనానికి రూ. 5 వేలు, అక్కమహాదేవి గుహల సఫారీ 14 కి.మీ ప్రకృతి అందాల మధ్య ప్రయాణానికి.. 5 సీట్ల వాహనానికి రూ. 3 వేలు వసూలు చేస్తున్నారు.ఈ సఫారీ కార్యకలాపాలన్నీ కూడా స్థానిక చెంచు గిరిజనులే నిర్వహిస్తున్నారు. మొత్తం 18 సఫారీ వాహనాలకు వారే డ్రైవర్లుగా, నేచర్ గైడ్‌లుగా వ్యవహరిస్తూ పర్యాటకులకు అడవి గురించి వివరిస్తారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా 'టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్'కు, గిరిజనుల జీవనోపాధికి మళ్లిస్తున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా టైగర్ రిజర్వ్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఫరాహాబాద్ వ్యూ పాయింట్, గుండం, దోమల పెంట వంటి ప్రాంతాల్లో బయో-టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు పర్యాటకులు రాకపోకలు సాగించే చోట స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించారు. వన్యప్రాణుల కోసం అడవి లోపల సోలార్ బోర్ వెల్స్, నీటి కుంటలను నిర్వహిస్తున్నారు. 2025 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు దాదాపు 50 సార్లు పులులు పర్యాటకులకు కనిపించడం ఇక్కడి అడవి ఆరోగ్యాన్ని సూచిస్తోంది.దేశ వ్యాప్తంగా జరుగుతున్న 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026' (పులుల గణన) కారణంగా జనవరి 20 నుంచి 25 వరకు అమ్రాబాద్‌లో సఫారీ కార్యకలాపాలను నిలిపివేశారు. ఈ పులుల గణన కార్యక్రమంలో మె?త్తం 139 మంది అటవీ సిబ్బందితో పాటు 170 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు.

వైసీపీతో బీసీవై కలిసి పోటీ..!

విజయవాడ,: రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఏ స్థితిలో ఉంటారో చెప్పలేము. ఎందుకంటే ఒకసారి ఓటమి ఎదురవుతుంది. మరోసారి గెలుపు తలుపు తడుతుంది. అయితే రాజకీయ అవసరాలు కూడా అంతే. ఎవరితో ఏ అవసరం వస్తుందో చెప్పలేం కూడా. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అదే పరిస్థితి. ప్రత్యర్థి పార్టీలను ఓ రేంజ్ లో వేసుకోవడం వైసీపీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు. అయితే ఈ విషయంలో జనసేన కూడా బాధితురాలు. ఎందుకంటే జనసేన ను టార్గెట్ చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రచారం అంటూ లేదు. మొన్న జనసేన సంపూర్ణ విజయం, వైయస్సార్ కాంగ్రెస్ దారుణ ఓటమితో ఈ ప్రచారం కొట్టుకెళ్లిపోయింది. కానీ ఇప్పుడు అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారత చైతన్య యువజన పార్టీ.. అలియాస్ బిసివై పార్టీపై ఆధారపడుతోందన్న టాక్ ప్రారంభం అయింది. ఆ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడుతుండడం కొత్త రాజకీయ పరిణామం.చిత్తూరు జిల్లాకు చెందిన బోడె రామచంద్ర యాదవ్ భారత యువజన చైతన్య పార్టీని ఏర్పాటు చేశారు. బడుగులకు రాజ్యాధికారం అన్న నినాదంతో ఈ పార్టీని స్థాపించారు. పారిశ్రామికవేత్త అయిన బోడే రామచంద్ర యాదవ్ కు కేంద్రంలో మంచి పట్టు ఉంది. 2019 ఎన్నికల కు ముందు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి జనసేన తరఫున పుంగనూరు నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. కనీసం డిపాజిట్లు రాలేదు. అయితే తరువాత భారత చైతన్య యువజన పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బీసీవై పార్టీని టార్గెట్ చేశారు. పలుమార్లు బోడే రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి కూడా జరిగింది. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ చంద్రబాబు బీసీవై పార్టీ వెనుక ఉన్నారనేది అప్పట్లో ఒక విమర్శ.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే బోడె రామచంద్ర యాదవ్ పై ఓ రేంజ్‌లో విరుచుకుపడేవారు. ఆయన పేరును ప్రస్తావించేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. పూజకు పనికిరాని పువ్వు అని సంబోధించేవారు. గతంలో బోడె రామచంద్ర యాదవ్ పై దాడి జరిగినప్పుడు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఖండించారు. ఒక సాధారణ నేతగా ఉన్న బోడె రామచంద్ర యాదవ్ విషయంలో ప్రతిపక్ష నేత స్పందించడం అప్పట్లో ఒక సంచలనమే. కనీసం బీసీవై పార్టీ ఒక పార్టీయేనా అని వ్యాఖ్యానించేవారు వైసీపీ సామాన్య కార్యకర్తలు.. కానీ ఇటీవల ఎందుకో బోడె రామచంద్ర యాదవ్ రూట్ మారింది. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని విపరీతంగా వ్యతిరేకిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి విషయంలో సానుకూలంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కట్టాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే బీసీవై పార్టీని కూటమి ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నారన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

సొంత ఆయిల్ ఉత్పత్తిపై భారత్ దృష్టి



న్యూఢిల్లీ,: భారత్ ప్రపంచంలో చమురు వినియోగ దేశాల్లో రెండోస్థానంలో ఉంది. మొదటిస్థానంలో చైనా ఉంది. భారత్ 90 శాతం చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్?రష్యా యుద్ధంతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో మిత్రదేశమైన రష్యాకు భారత్ అండగా నిలిచింది. మరోవైపు రష్య కూడా బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు ఇంధనం సరఫరా చేస్తోంది. అయితే దీనిని అమెరికా జీర్ణించుకోవడం లేదు. ఈ కరణంగానే అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఇంకా విధిస్తామని బెదిరిస్తున్నాడు. మరోవైపు వెనుజువెలా ఆక్రమణ నేపథ్యంలో రష్యాలోని షెల్ ఆయిల్‌ను భారత్‌కు సరఫరా చేయాలని ప్లాన్ వేస్తున్నాడు. ఈ క్రమంలో భారత్ వైవిధ్యమైన మార్గాలు అన్వేషిస్తోంది. ఇంధన భద్రతను బలోపేతం చేస్తోంది. తాజాగా యూఏఈ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటన సందర్భంగా మోదీతో కీలక చర్చలు జరిపారువెనెజువెలాలోని 'సాన్ క్రిస్టోబల్' ప్రాజెక్టుల్లో ఓఎన్జీసీకి పెద్ద వాటాలు ఉన్నాయి. 600 మిలియన్ డాలర్ల లాభాలు చమురు రూపంలో అందుతాయి. కానీ అక్కడి ముదురో ప్రభుత్వం కూలిపోవడంతో ఇప్పుడు సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గయానాలో 11 బిలియన్ బ్యారెళ్ల నిల్వల్లో ఓఎన్జీసీ, రిలయన్స్ 2026 వేలంలో పాల్గొని ఉత్పత్తి హక్కులు సాధించబోతున్నాయిరష్యాలో ఓఎన్జీసీకి సాఖాలిన్?1లో 20%, వాంకోర్ క్షేత్రంలో 26% వాటాలు. 2009లో టామ్సక్ ప్రాంతంలో ఇంపీరియల్ ఎనర్జీని పూర్తిగా స్వాధీనం చేసుకుంది.

ఈ ప్రాజెక్టులు భారత ఇంధన అవసరాలకు స్థిరమైన మద్దతు.అబుదాబిలో బీపీసీఎల్, ఐవోసీ కలిసి ఃఉర్జా భారత్' సంస్థ ఆన్‌షోర్ బ్లాక్?1లో చమురు కనుగొన్నాయి. తాజాగా ఎక్స్ఎన్?76 (షిలైఫ్) బావిలోతేలిక ముడి చమురు, ఎక్స్ఎన్?79 (హబ్షాన్)లో కొత్త నిక్షేపాలు లభించాయి. 6,162 చ.కి.మీ. విస్తీర్ణంలో 100% హక్కులతో పూర్తి ఉత్పత్తి అనుమతి. 2019 నుంచి సాగుతున్న అన్వేషణ దశముగిసి, భారీ పెట్టుబడులతో తవ్వకాలు మొదలయ్యాయి. యూఏఈ ఇంధన ఉత్పత్తిలో కూడా ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద భాగస్వామిగా మారింది.సౌదీ సరఫరాలు, రష్యా?వెనెజువెలా?గయానా ప్రాజెక్టులు, అబుదాబి ఉత్పత్తి? ఇవి భారతాన్ని దిగుమత ఆధారాల నుంచి స్వావలంబన వైపు నడిపిస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి భారత్ స్వయం సమృద్ధి మార్గం ఎంపిక చేసుకుంది.

3 జిల్లాలో 6 అర్బన్ ఫారెస్టులు

హైదరాబాద్, : తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాలల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ అటవీ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు ఆరోగ్యకర మైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో6అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్‌లల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతిలో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి కేంద్రాలు, పచ్చని మైదానాలు ఏర్పాటు చేయనున్నారు.ఆదిలాబాద్, మంచిర్యాల, మేడ్చల్- మల్కాజ్‌గిర్ జిల్లాలో ఈ 6 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మావళా, యూపల్‌గూడ?ఎఎ పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక మంచిర్యాల జిల్లాలో ఇందారం (క్యాతనపల్లి మండలం), చెన్నూర్‌లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ ?మల్కాజ్‌గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు,తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో..14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున..రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1),కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.



వేప ఆకుల నమలితే శరీరంలో జరిగే మార్పు ఇదే!



కొన్ని మూలికలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒకేసారి ఎన్నోరకాల వ్యాధులకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. వేప అటువంటి ఆయుర్వేద మూలికలలో ఒకటి. ఇది చర్మం నుండి శరీరం వరకు అనేక ముఖ్యమైన అవయవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం, ఎండాకాలంలో వేప పువ్వులు తినడం వల్ల శరీరం ప్రశాంతంగా ఉంటుంది. ఈ పువ్వులు పిత్తను శాంతపరుస్తాయని చెబుతారు. ఈ కారణంగా, దక్షిణ భారతదేశంలో వేసవి ప్రారంభంలో వీటిని తింటారు. వేపలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ మూలిక రక్తాన్ని శుద్ధి చేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. చర్మ ఛాయను మెరుగుపరుస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల కురుపులు, రింగ్‌వా, దురద వంటి చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

వేపను చేదుగా భావిస్తారు. కానీ, ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరమైన ఔషధంగా భావిస్తారు. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. వేప ఆకులను నమలడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఇది నోటి కుహరంలోని బ్యాక్టీరియాను చంపి దంతాలు, చిగుళ్ళను బలపరుస్తుంది. వేప తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్, ఆమ్లత్వం తగ్గుతుంది. డయాబెటిస్‌లో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఇది సహాయకరంగా పరిగణించబడుతుంది. వేప ఆకులు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం శరీరాన్ని లోపలి నుండి శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. వేప ఆకులను తినడం వల్ల రక్తంలో చక్కెర, రక్తపోటు, కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ఆయుర్వేదంలో వేప ఆకులు, పువ్వుల రసం లేదా కషాయాన్ని రోగనిరోధక శక్తిని పెంచడానికి, దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి, శరీరాన్ని శుభ్రపరచడానికి క్రమం తప్పకుండా తీసుకుంటారు. వేపను మాత్రమే కాకుండా కలకండతో కలిపి కూడా తీసుకోవడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఈ రెండు పదార్థాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. వేడి సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.

అంతర్గత బలహీనతను తగ్గిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది.

టీ తాగేటప్పుడు ఈ పొరపాట్లు చేస్తున్నారా?



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాల్లో టీ (తేనీరు) ఒకటి. ముఖ్యంగా భారతదేశంలో చాలా మంది ఉదయాన్నే ఒక కప్పు టీతో రోజును ప్రారంభిస్తారు. శరీరానికి ఉత్సాహాన్ని, మనసుకు చైతన్యాన్ని అందించే టీ ఆరోగ్యానికి కూడా కొన్ని ప్రయోజనాలను అందిస్తుంది. అయితే టీ తయారుచేసే విధానం లేదా తాగే సమయంలో చేసే కొన్ని పొరపాట్లు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీ అంటే చాలా మందికి అమితమైన ఇష్టం. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు వేడి టీ తాగితేనే రోజు ప్రారంభమైన భావన కలుగుతుంది. శరీరానికి, మనసుకు ఉత్సాహాన్ని అందించే ఈ పానీయం మన దైనందిన జీవితంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అయితే టీ తయారీ లేదా టీ తాగే సమయంలో చేసే కొన్ని సాధారణ పొరపాట్లు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మందికి ఉదయం నిద్రలేవగానే ఖాళీ కడుపుతో టీ తాగే అలవాటు ఉంటుంది. అయితే ఇలా చేయడం వల్ల టీలోని ఆమ్ల పదార్థాలు కడుపు లోపలి పొరను ప్రభావితం చేసే అవకాశం ఉంది. దీంతో గుండెల్లో మంట, అజీర్ణం, ఆకలి తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అందుకే ఉదయం ముందుగా ఒక గ్లాసు నీరు లేదా జీలకర్ర కలిపిన గోరువెచ్చని నీరు తాగి, అల్పాహారం తర్వాత టీ తీసుకోవడం మంచిది. టీ రుచి బాగా రావాలనే ఉద్దేశంతో కొందరు టీ పొడిని ఎక్కువసేపు నీటిలో మరిగిస్తుంటారు. కానీ ఇలా చేయడం వల్ల 'టానిన్' అనే పదార్థం అధికంగా విడుదలై టీ చేదుగా మారుతుంది. అంతేకాకుండా కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలకు కూడా కారణమవుతుంది. అలాగే టీని వడకట్టేందుకు చాలామంది ప్లాస్టిక్ జల్లెడలను ఉపయోగిస్తుంటారు. అయితే వేడి టీతో ప్లాస్టిక్‌లోని కొన్ని రసాయనాలు కలిసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంలో ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. అందువల్ల ప్లాస్టిక్ జల్లెడల బదులుగా స్టీల్ జల్లెడలను ఉపయోగించడం ఉత్తమం. ఒకసారి తయారైన టీని పదేపదే వేడి చేసి తాగడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా చేయడం వల్ల టీలోని రసాయనిక లక్షణాలు మారి ఆమ్లత్వం పెరగవచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచే ఫ్రూట్స్..



వర్షాకాలం రాగానే వాతావరణం చల్లబడి ఎంతో ఆహ్లాదకరంగా మారుతుంది. కానీ, ఇదే సమయంలో గాలిలో మరియు నీటిలో బ్యాక్టీరియా, వైరస్‌ల వ్యాప్తి విపరీతంగా పెరిగిపోతుంది. వానాకాలంలో మన శరీరంలో రోగనిరోధక శక్తి సహజంగానే కాస్త మందగిస్తుంది. దీనివల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు మనల్ని సులభంగా అటాక్ చేస్తూ ఉంటాయి. ప్రకృతి మనకు ఆయా సీజన్లలో వచ్చే వ్యాధుల నుండి తట్టుకోవడానికి వీలుగా కొన్ని ప్రత్యేకమైన పండ్లను ప్రసాదించింది. వర్షాకాలంలో లభించే కొన్ని రకాల పండ్లను రోజూ తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. మరి ఈ మాన్సూన్ సీజన్‌లో మనం ఖచ్చితంగా తినాల్సిన ఆ ఆరోగ్యకరమైన పండ్లు ఏంటో, వాటి వల్ల కలిగే లాభాలేంటో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.

వర్షాకాలంలో లభించే అత్యంత పవర్‌ఫుల్ పండు నేరేడు. ఇందులో ఐరన్, ఫోలేట్, పొటాషియం మరియు విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనతను తగ్గించడమే కాకుండా, వర్షాకాలంలో వచ్చే పొట్ట ఇన్ఫెక్షన్లు మరియు డయేరియా సమస్యలను నివారిస్తుంది.

జాజికాయ నీరులో అద్భుతమైన ప్రయోజనాలు!



మన వంటగదిలో ఉండే సుగంధ ద్రవ్యాలు కేవలం ఆహారానికి రుచి, సువాసనను అందించడానికే కాకుండా, ఆరోగ్యానికి పట్టుకొమ్మలుగా పనిచేస్తాయి. భారతీయ సాంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదంలో శతాబ్దాలుగా అనేక తీవ్రమైన వ్యాధుల నివారణకు ఈ ద్రవ్యాలను ఉపయోగిస్తున్నారు. జాజికాయ నీటిని అంటే జాజికాయ పొడి కలిపిన నీరు తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం అద్భుతంగా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పోషకాల గని – జాజికాయ: జాజికాయలో సహజసిద్ధమైన యాంటీ బయోటిక్ గుణాలు ఉంటాయి. ఇందులో శరీరానికి అవసరమైన కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరన్, కాపర్ వంటి ఖనిజ లవణాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇన్ని పోషకాలున్న ఈ నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు. జీర్ణ సమస్యలకు శాశ్వత పరిష్కారం: జాజికాయలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కడుపు ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. జీర్ణక్రియను వేగవంతం చేసి, నేటి కాలంలో చాలామందిని వేధించే మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి.

ఆ స్వేచ్ఛతో భారమంతా దిగిపోయింది..



కోలీవుడ్ లోకనాయకుడు కమల్ హాసన్ కూతురిగా ఇండస్ట్రీకి వచ్చిన అక్షర హాసన్ ప్రత్యేకమైన గుర్తింపును రాబట్టుకున్నారు. 'షమితాబ్తో' నటిగామారిన ఆమె బాలీవుడ్‌లో పలు చిత్రాలతో మెప్పించారు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ స్టార్ కిడ్‌గా అమ్మడుకి క్రేజ్ బాగానే వచ్చింది. ఇటీవల 'సిమ్యులాక్రా' చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన ఈ భామ.. తాజాగా, ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కెరీర్ గురించి చెబుతూ అక్షర ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తన మొదటి ఉద్యోగం నటిగా గానీ, అసిస్టెంట్ డైరెక్టర్‌గా గానీ కాదని, మొదట కొరియోగ్రాఫర్‌గా కెరీర్ ప్రారంభించానని చెప్పారు. స్నేహితుల మ్యూజిక్ వీడియోలకు డాన్స్ కంపోజ్ చేసేదానినని, అసలైన తన లక్ష్యం దర్శకత్వం వహించడమేనని తెలిపారు.

సాహసం మళ్లీ మొదలవుతోంది..



ఆది పినిశెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మరకతమణి'. 2017లో విడుదలైన ఈ మూవీ హిట్ అందుకోగా.. దీనికి సీక్వెల్‌గా 'మరకతమణి -2' ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సీక్వెల్‌లో ఆది పినిశెట్టి, సత్యరాజ్, ప్రియా భవాని శంకర్, నక్కీ గల్రానీ పినిశెట్టి ప్రధాన పాత్రలు పోషిస్తుండగా..ఆర్కే శరవణన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సుధన్ సుందరం, మనీష్ సింఘాల్, దుర్గారం చౌదరి,దేవ్, కేవీ దురై నిర్మాతలు. ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా స్టార్ట్ అయినా ఈ చిత్రం జెట్ స్పీడ్‌లో షూటింగ్ జరుపుకుంది. ఈ మేరకు తాజాగా మరకతమణి-2 చిత్రీకరణ దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. మరకతమణి-2 షూటింగ్ పూర్తయింది' అనే క్యాప్షన్‌తో చిన్న వీడియో క్లిప్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నట్లు తెలిపారు.

మహిళా స్వేచ్ఛా ప్రయాణంతో వస్తున్న గౌరీ కిషన్ 'తారగై'..



వైవిధ్యమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్‌బ్యూటీ గౌరీ కిషన్ ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం'తారగై'. 'ఝుగరం' ఫేమ్ క్రిష్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. స్వీడ్ రీల్స్ స్టూడియో బ్యానర్‌పై వస్తున్న తొలి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. ఈ చిత్రంలో నటులు కాళీ వెంకట్, శ్రీమాన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మహిళల జీవితాలు, వారి ప్రయాణాలు, వారు జీవితంలో తీసుకునే కీలక నిర్ణయాలు, వ్యక్తిగత స్వేచ్ఛ అనే ప్రధానాంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని సమాచారం. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన గౌరీ కిషన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచింది. తాజాగా, గాంధీ జయంతి సందర్భంగా మేకర్స్ ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో పెళ్లికూతురు గెటప్‌లో ఉన్న గౌరీ కిషన్ అర్ధరాత్రి సమయంలో నడిరోడ్డుపైకి వచ్చి, చెన్నైకి వెళ్లే బస్సును ఎక్కడం ఆసక్తికరంగా చూపించారు. ఆ తర్వాత ఆమె ప్రయాణంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి, ఆమె జీవితం ఏ మలుపు తిరిగింది అనేది ఈ సినిమాలో ప్రధాన హైలైట్‌గా నిలవనుంది. ఈ గ్లింప్స్‌కు మేకర్స్ జోడించిన మహాత్మా గాంధీ గారి కోట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. "ఏ రోజునైతే ఒక మహిళ రాత్రివేళ రోడ్లపై నిర్భయంగా నడవగలదో, ఆ రోజేభారతదేశం నిజమైన స్వాతంత్ర్యం పొందిందని మనం చెప్పగలం" అనే మహాత్మా గాంధీ మాటలతో పాటు.. "ఒక మహిళ, ఒక ప్రయాణం, ఆమె స్వేచ్ఛ" అనే క్యాప్షన్‌ను జత చేశారు.

కష్టకాలం గుర్తుంది.. అందుకే ఆ పిలుపు నేనే ఇస్తున్నాను



టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రాజ్ తన 'మోగ్లీ' సినిమా విడుదల అయి పది నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన ప్రకటన చేశారు. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తు ప్రాజెక్ట్ కోసం కొత్త రచయితల కోసం వెతుకుతున్నట్లు ఆయన వెల్లడించారు. "నా రెండో సినిమా 'మోగ్లీ' వచ్చి సరిగ్గా పది నెలలు అయింది.

ఈరోజు కూడాప్రేక్షకుల నుంచి నాకు మెసేజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఈ కథకు రెండో భాగం వచ్చి ఉంటే బాగుండేదని, ప్రధాన సంఘర్షణ ఇలా ఉండి ఉంటే పాత్రలు ఆ దిశగా వెళ్లేవని అభిమానులు పంపుతున్న సందేశాలు చాలా అందంగా ఉన్నాయి.

ఒకే కథపై ఇన్ని రకాల ఆలోచనలు ఉండవచ్చని నాకు గుర్తు చేశాయి" అని సందీప్ రాజ్ రాసుకొచ్చారు. అలాగే తన పాత రోజులను గుర్తు చేసుకుంటూ.. 2018లో తాను ఒక యూట్యూబ్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు, ఎవరైనా తమ రైటింగ్ టీమ్‌లో చేరమని పిలుస్తారేమోనని ఎంతో ఎదురు చూశానని తెలిపారు. ఆ కష్టం తనకు తెలుసు కాబట్టి, తనలాగే మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువ రచయితల కోసం చూస్తున్నానని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తాను కొత్త కథల కోసంగానీ, హీరోల కోసం గానీ వెతకడం లేదని, విభిన్నమైన ఆలోచనలు ఉన్న రచయితలు కావాలని ఆయన కోరారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com